జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 146 విశాఖపట్నం | మంగళవారం 9 ఫిబ్రవరి 2021 | 8 పేజీలు | వెల : 5.00

## కనీస మద్దతు ధరపై మోదీ కీలక ప్రకటన



- మద్దతు ధర ఎప్పటికీ కొనసాగుతుంది
- రైతుల ఉద్యమంలో అసాంఘిక శక్తులు చొరబడ్డాయి
- సిక్కులపై మోదీ ప్రశంసలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (ప్రజాపాలన) :** కేంద్రం తీసుకువచ్చిన నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమం చేస్తోన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఈ చట్టాలు అమల్లోకి వస్తే.. కనీస మద్దతు ధరను పూర్తిగా ఎత్తివేస్తారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి కేంద్రం రైతులతో పలు దఫాలుగా చర్చలు జరిపినప్పటికి ఫలితం లేకుండా పోయింది. మరోవైపు రైతుల ఉద్యమానికి అంతర్జాతీయంగా మద్దతు లభిస్తోంది. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. పంటలకు ప్రకటించిన కనీస మద్దతు ధర ఎప్పటికి కొనసాగుతుందని.. ఇప్పటికైనా కేంద్ర నాయకులు చర్చలకు వచ్చి.. వ్యవసాయ చట్టాలపై నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించేందుకు కృషి చేయాలని కోరారు. ఇక సోమవారం రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రసంగం సందర్భంగా మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర అనేది గతంలో ఉంది.. ఇప్పుడు ఉంది.. ఇక మీదట కూడా కొనసాగుతుంది. పేదలకు తక్కువ ధరకు అందించే రేషన్ ఇక మీదట కూడా కొనసాగుతుంది. మండీలను ఆధునీకరిస్తాము. మన వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర మంత్రులతో మాట్లాడుతున్నారు. ఆందోళన ఏం లేదు. ఈ వేదిక ద్వారా వారిని మరోసారి చర్చలకు ఆహ్వానిస్తున్నాను" అన్నారు. ఇక వ్యవసాయ చట్టాలపై కేంద్రం సడెన్‌గా ఇలాంటి ప్రకటన చేయడంతో విపక్షాలు యూటర్న్ తీసుకోవడానికి గల కారణాలు ఏంటని ప్రశ్నించాయి. అందుకు మోదీ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన కోటేన్‌ని ఒకదాన్ని వ్యాఖ్యానించారు. "ప్రస్తుతం కొనసాగుతున్న మార్కెటింగ్ వ్యవస్థ 1930లో ఏర్పాటయ్యింది. దీనిలో చాలా అంశాలు రైతులకు ప్రయోజనం లేనివి ఉన్నాయి. ఫలితంగా రైతులు తమ పంటకు ఎక్కువ రేటును పొందలేకపోతున్నారు. వీటన్నింటిని తొలగించాలనే ఉద్దేశంతోనే మా ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఒక పెద్ద ఉమ్మడి మార్కెట్‌ను తీసుకురావాలని భావించింది" అన్నారు. ఇక రైతుల ఉద్యమంలో విద్రోహక శక్తులు కూడా ఉన్నాయని మోదీ మరోసారి ఆరోపించారు. "దేశంలోకి ప్రస్తుతం ఆందోళన్ జీవి అనే కొత్త రకం వైరస్ ప్రవేశించింది. అది దేశంలో ఎక్కడైనా విద్యార్థులు, లాయర్లు, కార్మికులు ఆందోళన చేపడుతున్నారని తెలిస్తే చాలు.. అక్కడికి వెళ్లి దాన్ని మరి కాస్త పెద్దది చేసే ప్రయత్నం చేస్తుంది. ఆందోళన అనేది వారి జీవితాల్లో ఓ భాగం అయ్యింది. అలాంటి వారిని గుర్తించి.. వారి బారి నుంచి దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది" అన్నారు. ఇక ఎఫ్‌డీఐల మీద కూడా మోదీ స్పందించారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల అంశంలో దేశం ఎంతో ప్రగతి సాధించిం దని.. దీనిలో కూడా విద్రోహ శక్తులు చేరకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సిక్కులపై మోదీ ప్రశంసలు కురిపించారు. వారు దేశానికి ఎంతో సేవ చేశారని.. దేశం వారి త్యాగాలను ఎన్నటికి మర వదన్నారు. కానీ కొన్ని అసాంఘిక శక్తులు వారిని అప్రదిష్ట పాలు చేయాలని చూస్తున్నాయని మోదీ ఆరోపించారు.

## ఆ నిర్మాణాలను త్వరగా పూర్తి చేయండి

### ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి



**విశాఖపట్నం, ఫిబ్రవరి 8 (ప్రజాపాలన) :** అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. విశాఖ, ఏఎంఆర్‌డీఏ పరిధిలోని ప్రాజెక్ట్‌లపై సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. కరకట్ట రోడ్డును 4 లైన్లుగా విస్తరించే ప్రతిపాదనపై సీఎం జగన్‌కు అధికారులు వివరాలు అందించారు. అమరావతి ప్రాంత అభివృద్ధికి ఈ రోడ్డు కీలకంగా మారుతుందని, దానికి ఆనుకొని ఉన్న రోడ్లను కూడా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ఈ నిర్మాణం కోసం దాదాపు రూ. 150 కోట్లు అవుతుందని అంచనా. వీలైనంత త్వరగా దీన్ని పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. హ్యాపీనెస్ట్ ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. విశాఖ సముద్రతీరంలో 13.59 ఎకరాల్లో ప్రాజెక్ట్ ప్రతిపాదనలపై చర్చించారు. గతంలో ఇదే భూమిని లూలూ గ్రూప్‌కు కారుచౌకగా 33 ఏళ్ల లీజ్‌కు గతప్రభుత్వం కట్టబెట్టింది. ప్రభుత్వానికి అధిక ఆదాయం వచ్చేలా, విశాఖకు తలమానికంగా రూపుదిద్దేలా పలు ప్రతిపాదనలపై సీఎం సమీక్షించారు. ఎన్‌బీసీసీ, ఏపీఐఐసీ కమర్షియల్ ప్లాజా, రెసిడెన్షియల్ కాంప్లెక్స్ నిర్మాణాల వల్ల కనీసం ప్రభుత్వానికి రూ. 1450 కోట్ల నికర ఆదాయం వస్తుందని ఎన్‌బీసీసీ తెలిపింది

## వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటాం..



- ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికుల నిరసన సభ
- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు సంఘీభావం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 8 (ప్రజాపాలన) :** విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ పోరు మొదలయింది. ప్రజాప్రతినిధుల సహకారంతో కార్మికులు ఆందోళన బాట పట్టారు. స్టీల్ ప్లాంట్ బి సి గేట్ వద్ద సోమవారం ఉదయం నిర్వహించిన నిరసన సభకు పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్‌తో పాటు పలువురు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు సంఘీభావం తెలిపారు. ఇందులో అన్ని పార్టీల అనుబంధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఉద్యమ స్ఫూర్తితో ఆవిర్భవించిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను అదే ఉద్యమస్ఫూర్తితో కాపాడుకుంటామని కార్మిక నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా వైజాగ్ స్టీల్‌ప్లాంట్ లాభాల్లో ఉందని, విస్తరణ కారణంగా రుణాలు తీసుకోవడం జరిగిందని నాయకులు పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏకపక్షంగా ప్లాంట్‌ను తీసుకోవాలని ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ విషయంలో రాష్ట్రంలోని బీజేపీ నాయకులు, మిగతా 2లో..

## రాజకీయాల్లోకి వస్తా.. త్వరలో మిమ్మల్ని కలుస్తా : శశికళ



**చెన్నై, ఫిబ్రవరి 8 (ప్రజాపాలన) :** తాను త్వరలోనే పూర్తిస్థాయిలో రాజకీయాల్లోకి వస్తానని ప్రజలను కలుస్తానని ఏఐఏడీఎంకే బహిష్కృత నాయకురాలు శశికళ తెలిపారు. అక్రమాస్తుల కేసులో బెంగళూరు కారాగారంలో నాలుగేండ్లు జైలు శిక్ష అనుభవించి విడుదలైన ఆమె సోమవారం భారీ ర్యాలీగా తమిళనాడు చేరుకున్నారు. తిరుపత్తూరు జిల్లాలో శశికళకు ఘన స్వాగతం పలికారు. అన్నాడీఎంకే జెండాలతో అభిమానులు ఆహ్వానించారు. తొలుత ముత్తుమారి అమ్మన్ ఆలయంలో శశికళ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తాను ప్రతిపక్షానికి భయపడబోనని ఆమె అన్నారు. ఏఐఏడీఎంకే చాలా పోరాటాలను ఎదుర్కొన్నదని, మిగతా 2లో..

## ఏకగ్రీవాలకు ఎన్నికల కమిషన్ గ్రీన్‌సిగ్నల్



**అమరావతి, ఫిబ్రవరి 8 (ప్రజాపాలన) :** ఏపీలో తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇదిలా ఉంటే చిత్తూరు, గుంటూరు జిల్లాల్లో జరిగిన ఏకగ్రీవాలపై గతంలో ఎస్ఈసీ సీరియస్ అయ్యారు. ఏకగ్రీవాలను ప్రకటించొద్దని కలెక్టర్లకు ఆదేశించారు. తాజాగా ఈ రెండు జిల్లాలపై కీలక నిర్ణయం తీసుకుంది. రెండు జిల్లాల ఏకగ్రీవాలకు ఎన్నికల కమిషన్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు గుంటూరు, చిత్తూరు జిల్లాలకు ఎన్నికల కమిషన్ సమాచారం అందించింది. రేపోమాపో ఏకగ్రీవం అయిన అభ్యర్థులకు డిక్లరేషన్లు ఇచ్చే అవకాశం ఉంది.

## కొత్త పార్టీపై నేడు ప్రకటన చేయనున్న వైఎస్ షర్మిల..!



**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (ప్రజాపాలన) :** వైఎస్ షర్మిల హైదరాబాద్ లోటస్ పాండ్‌లో మంగళవారం సమావేశం నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. వైఎస్ఆర్ అభిమానులు ఈ సమావేశానికి రావాల్సిందిగా ఇప్పటికే ఫోన్లు వెళ్లినట్టు తెలుస్తున్నది. దీంతో వైఎస్ షర్మిల సొంత పార్టీ


## ఆ జిల్లాల ఏకగ్రీవాలపై ఎస్ఈసీదే తుది నిర్ణయం

### స్పష్టం చేసిన గోపాలకృష్ణ ద్వివేది



**అమరావతి, ఫిబ్రవరి 8 (ప్రజాపాలన) :** రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం తొలి దశ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయని పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది తెలిపారు. మొత్తం 12 జిల్లాల్లో.. 2,724 గ్రామ పంచాయతీల్లో.. 29,732 పోలింగ్ కేంద్రాలలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 525 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయని తెలిపారు. అన్నిచోట్లా కోవిడ్ జాగ్రత్తలు తీసుకుంటున్నామని, మాస్కులు, గ్లోజులు, శానిటైజర్లు పంపిణీ చేశామని తెలిపారు. జోనల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు సిద్ధంగా ఉన్నారని, కమాండ్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. 3 సైజులలో బ్యాలెట్ మిగతా 2లో..

## అర్హత మార్కులు తగ్గించే సీట్లు భర్తీ చేయండి : సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 (ప్రజాపాలన) :** దేశవ్యాప్తంగా ఉన్న దంత వైద్య కళాశాలల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి సుప్రీం కోర్టు గ్రీన్ సిగల్ ఇచ్చింది. దాదాపు ఏడు వేల సీట్లను భర్తీ చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. అర్హత మార్కులు ఎక్కువ ఉన్న కారణంగా చాలా సీట్లు మిగిలిపోయాయని, వాటిని భర్తీ చేసేందుకు అర్హత మార్కులు తగ్గించాలని కోరుతూ.. ఆంధ్రప్రదేశ్ దంత వైద్య కళాశాలల సంఘం సహా వేర్వేరు రాష్ట్రాలు పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై సోమవారం విచారించిన సుప్రీం కోర్టు పైవిధంగా తీర్పునిచ్చింది. ఈ సీట్లను మెరిట్ ఆధారంగానే భర్తీ చేయాలని స్పష్టం చేసింది. అర్హత మార్కులు తగ్గించడం సహా ఈనెల 18 వరకు గడువు ఇస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా అర్హత మార్కులు తగ్గించాలని పిటిషనర్లు కోరగా.. ఇందుకు కేంద్రం అభ్యంతరం తెలిపింది. కాగా ప్రభుత్వ వాదనను తోసిపుచ్చిన సుప్రీంకోర్టు.. అర్హత మార్కులను తగ్గించింది. జనరల్ కేటగిరీలో 10 శాతం, ఒబిసి, ఎస్సి, ఎస్టిలకు 15 శాతం అర్హత మార్కుల శాతాన్ని తగ్గిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది.




## వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటాం..

(మొదటిపేజీ తరువాయి)

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పందించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్షత చూపిస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లేఖను స్ఫూర్తిగా తీసుకొని స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని కార్మిక సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ ఉద్యమానికి పర్యాటక శాఖ మంత్రితో పాటు పలువురు ఎమ్మెల్యేలు తమ మద్దతు తెలిపారు. కేంద్రం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే, రైతు ఉద్యమానికి మించిన ఉద్యమం కొనసాగిస్తామని పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ హెచ్చరించారు.

## ఆ జిల్లాల ఏకగ్రీవాలపై ఎస్ఈసీదే తుది నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

బాక్సులను ఎన్నికలకు సిద్ధం చేశామని వెల్లడించారు. ఈ సారి పంచాయతీ ఎన్నికల్లో నోటా గుర్తు కూడా ఉందని, నోటాకి పడిన ఓట్ల లెక్కింపు జరగదని పేర్కొన్నారు. గుంటూరు, చిత్తూరు జిల్లాల్లోని ఏకగ్రీవాలపై ఎస్ఈసీ నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు.

## రాజకీయాల్లోకి వస్తా.. త్వరలో మిమ్మల్ని కలుస్తా : శశికళ

(మొదటిపేజీ తరువాయి)

ఫీనిక్స్ లాగా ఉద్భవించిందని శశికళ తెలిపారు. మన ఉమ్మడి శత్రువును ఓడించడానికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఏఐఏడీఎంకే జెండాను కారుకు పెట్టుకోవడంపై శశికళ సమర్థించుకున్నారు. పార్టీ జెండాను తాను వాడటంపై ఫిర్యాదులు చేసేవారు తనను చూసి భయపడుతున్నారని విమర్శించారు. జయలలిత రాజకీయ వారసురాలిని తానేనని ఆమె చెప్పారు. అన్నాడీఎంకే ప్రధాన కార్యాలయానికి వెళ్తారా అన్న మీడియా ప్రశ్నకు 'ఏమి జరుగుతుందో వేచి చూడండి' అని సమాధానమిచ్చారు.

## కొత్త పార్టీపై నేడు ప్రకటన చేయనున్న వైఎస్ షర్మిల..!

(మొదటిపేజీ తరువాయి)

పెట్టనున్నారంటూ వస్తున్న ప్రచారం నిజమని తేలిపోయింది. మంగళవారం ఆమె పార్టీకి పునాది వేయనున్నారని తెలుస్తోంది. దీనికి సంబంధించి లోటస్‌పాండ్‌లోని బ్రదర్ అనిల్ కార్యాలయంలో రేపు షర్మిల కీలక సమావేశం నిర్వహించనున్నారు. ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.. అయితే, ఈ సమావేశం ఎజెండా ఏంటి? అనేదానిపై క్లారిటీ మాత్రం లేదు.
మొత్తానికి లోటస్‌పాండ్‌లో ఆత్మయ సమ్మేళనం నిర్వహించేందుకు సిద్ధమయ్యారు వైఎస్ షర్మిల. షర్మిల మనసులోని మాట ఇప్పటి వరకు బయటకు రాకపోయినా.. సన్నిహితులు చెబుతున్న ప్రకారం.. పార్టీ పెట్టేందుకు అన్ని ఏర్పాటు చేసుకుంటున్నారని.. పార్టీ ఏర్పాటుకు కావాల్సినదానిపై పలువురితో సంప్రదింపులు కూడా జరిపారనే ప్రచారం పొలిటికల్ సర్కిల్‌లో హాట్‌హాట్‌గా సాగుతోంది. మొత్తంగా రేపటి భేటీకి ఎవరు వస్తారు? ఏం చర్చిస్తారు..? ఏం నిర్ణయాన్ని ప్రకటిస్తారనే ఉత్కంఠ మాత్రం కొనసాగుతోంది.

## కోవిడ్ వ్యాక్సినేషన్ వేయించుకున్న కృష్ణాజిల్లా కలెక్టర్



**విజయవాడ, ప్రజాపాలన :** కృష్ణా జిల్లా కలెక్టర్ ఎఎండి ఇంతియాజ్ సోమవారం కోవిడ్ వ్యాక్సినేషన్ వేయించకున్నారు. విజయవాడ నగరంలోని గిరిపురం పట్టణ ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ కోవిడ్ వ్యాక్సినేషన్ వేయించుకున్నారు. కలెక్టర్‌తో పాటు ఆయన కుమార్తె హిబ ఫర్వీన్ కూడా వ్యాక్సినేషన్ వేయించుకున్నారు.

## గాలిపటం ఎగరేస్తూ ఇద్దరు బాలురు మృతి

**నెల్లూరు, ఫిబ్రవరి 8(ప్రజాపాలన) :** గాలిపటం సరదా ఓ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. గాలిపటం ఎగరవేస్తూ ప్రమాదానికి గురైన ఇద్దరు చిన్నారులు ప్రాణాలను కోల్పోయారు. ఈ విషాద ఘటన నెల్లూరు జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే నెల్లూరు జిల్లా ,కొడవలూరు మండలం, గండవరం లోని గౌతమ్నగర్లో గాలిపటాలు ఎగరేస్తు విద్యుత్ షాక్కు గురయ్యారు. దీంతో పుంగళూరు రాజేష్(11),నక్కా దినేష్ (8 ) అనే ఇద్దరు చిన్నారులు అక్కడిక్కడే మృతి చెందారు.పొలాల్లో గాలిపటం ఎగురవేస్తున్న క్రమంలో,గాలి పటాలు 11 కేవీ విద్యుత్ లైన్ కు తగిలి, విద్యుత్ షాక్ తో అక్కడిక్కడే ప్రాణాలు వదిలిన చిన్నారులు. దీంతో రెండు కుటుంబాలు తీవ్ర దు:ఖ సాగరంలో మునిగిపోయాయి. ఈ ఘటనతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ప్రతి ఒక్కరూ జల సంరక్షణపై అవగాహన కలిగి ఉండాలి

### నెహ్రూ యువ కేంద్రం అధికారి మహేందర్ రెడ్డి

**నెల్లూరు, ఫిబ్రవరి 8 (ప్రజాపాలన) :** ప్రస్తుత పరిస్థితుల రీత్యా భావితరాల భవిష్యత్తు కోసం జలసంరక్షణ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి ఆకుల మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.నెహ్రూ యువ కేంద్ర, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నెల్లూరు వెంకటేశ్వరపురం లోని పాలిటెక్నిక్ కాలేజ్ నందు "జలసంరక్షణ" పై అవగాహనా సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నెహ్రూ యువ కేంద్ర డిస్ట్రిక్ యూత్ ఆఫీసర్ ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు కోసం జల సంరక్షణకు మన మందరం కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహనరావు మాట్లాడుతూ సకల జీవరాసుల మనుగడకు జల వనరులు ప్రాణాధారమని గుర్తించి, ప్రతి నీటి బిందువును మన ఆత్మ బంధువుగా భావించాలని కోరారు. అనంతరం విద్యార్థులచే జల సంరక్షణ పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్ రాజు పాల్గొన్నారు.


# గ్రామ స్వరాజ్యం సాకారం చేద్దాం

- పల్లెలు బాగుంటేనే దేశం సుభిక్షం
- చిలకలూరిపేట నియోజకవర్గ చరిత్రలో తొలిసారి భారీగా ఏకగ్రీవాలు
- దాదాపు 25 శాతం గ్రామాలు ఏకగ్రీవమవడం సామాన్య విషయం కాదు
- ప్రజలు శాంతి, అభివృద్ధినే కోరుకుంటున్నారని ఈ ఎన్నికలు రుజువు చేస్తున్నాయి
- చిలకలూరిపేట శాసనసభ్యురాలు విడదల రజిని
- ఏకగ్రీవమైన గ్రామాల సర్పంచి అభ్యర్థులకు అభినందనలు



**చిలకలూరిపేట, ప్రజాపాలన :** చరిత్రలో ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా చిలకలూరిపేట నియోజకవర్గంలో పంచాయతీల పాలకవర్గాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయని స్థానిక శాసనసభ్యురాలు విడదల రజిని తెలిపారు. నియోజకవర్గంలోని ఆయా పంచాయతీలకు ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచి అభ్యర్థులంతా సోమవారం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సర్పచి అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే విడదల రజిని మాట్లాడుతూ నియోజకవర్గంలో మొత్తం 12 గ్రామాల పాలక కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయని చెప్పారు. యడ్లపాడు మండలంలో కొండవీడు సర్పంచ్‌గా షేక్ అబ్దుల్ కరీమ్, చంఘిస్‌ఖాన్‌పేట సర్పంచ్‌గా మల్లవరపు పోలవతి, యడ్లపాడు సర్పంచ్‌గా కారుచోల హేమ,నాదెండ్ల మండలం చందవరం సర్పంచ్ గా షేక్ మస్తాన్ వలి,చిరుమామిళ్ల సర్పంచ్‌గా సింగారెడ్డి లక్ష్మి, జంగాలపల్లి సర్పంచ్‌గా బత్తుల సీతారామిరెడ్డి,గొరిజవోలు సర్పంచ్‌గా గొర్రెపాటి గృహలక్ష్మి, ఇర్లపాడు సర్పంచ్‌గా మంగు రమాదేవి, చిలకలూరిపేట రూరల్ మండలం కట్టుబడివారిపాలెం సర్పంచ్ గా మేరం శ్రీనివాసరావు,యడవల్లి సర్పంచ్‌గా కొమిరిశెట్టి తిరుమల్లీశ్వరి, రాజాపేట సర్పంచ్ గా పఠాన్ మస్తాన్ వలి, పోతవరం సర్పంచ్ గా షేక్ అబ్దుల్ బాషా గ్రామాలు పాలకవర్గాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు.
ఈ ఎన్నికల్లో సర్పంచులుగా పదవులు చేపట్టబో తున్నవారంతా గ్రామస్వరాజ్యం సాకారం దిశగా అడుగులు వేయాలని సూచించారు. గ్రామాల పాలక కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం వలన ప్రభుత్వం కూడా భారీగా నగదు పారితోషికాన్ని ప్రకటించిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గ చరిత్రలో ఇప్పటివరకు ఏ పార్టీకి కూడా ఏకకాలంలో ఇన్ని పంచాయతీలు ఏకగ్రీవం కాలేదని, తొలిసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టించిందని వెల్లడించారు. ప్రజలు శాంతి, అభివృద్ధిని మాత్రమే కోరుకుంటున్నారనే విషయాన్ని ఈ ఎన్నికలు రుజువు చేస్తున్నాయని వివరించారు.

## రెండు ఏళ్లు పూర్తి చేసుకున్న కలెక్టర్ ఇంతియాజ్



**విజయవాడ, ప్రజాపాలన :** జిల్లా కలెక్టర్ ఏ.యండి . ఇంతియాజ్ కృష్ణాజిల్లా కలెక్టర్ గా గత రెండు ఏళ్లుగా అద్వితీయమైన సేవలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ ఏ.యండి. ఇంతియాజ్ ను పలువురు ఉన్నత అధికారులు అభినందనలు తెలిపారు . జిల్లా కలెక్టర్‌గా రెండు ఏళ్లు పూర్తి చేసుకున్న కలెక్టర్ ఇంతియాజ్‌ను స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం పలువురు అధికారులు కలసి కేక్ కట్ చేసి తమ అభినందనలు తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్లు డా.కె. మాధవిలత , ఎల్ . శివశంకర్ , కె.మోహన్ కుమార్ , డిఆర్ వో యం . వెంకటేశ్వర్లు , విజయవాడ సబ్ కలెక్టర్ హెచ్.యం ధ్యానచంద్ర , జెడ్పి సిఈవో సూర్యప్రకాష్ తదితరులు జిల్లా కలెక్టర్ ఏ.యండి . ఇంతియాజ్ కు పూలమొక్క ఇచ్చి శాలువతో సత్కరించారు . ఎటువంటి అధికార దర్పం చూపించకుండా ఎవరిని నొప్పించని రీతిలో జిల్లాను అన్ని కార్యక్రమాల్లో ముందు ఉంచేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న కలెక్టర్ ఇంతియాజ్ అందరికి స్ఫూర్తిదాయకమని జాయింట్ కలెక్టర్ డా . కె మాధవిలత పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలు , సమిష్టి కృషి వలనే గత 2019 సాధారణ ఎన్నికల్లో బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు , స్కాచ్ అవార్డు , సంపూర్ణ పోషన్ అవార్డు వంటివి పొందగలిగామన్నారు . కోవిడ్ నియంత్రణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరి బాగస్వామ్యంతో కోవిడను కట్టడి చేయగలిగమన్నారు . ఇదే స్ఫూర్తితో అందరూ సమిష్టి కృషితో కృష్ణా జిల్లాను ప్రగతి పథంలో ఉంచుదామన్నారు . మంచి అధికారులతో కూడిన బృందతో పనిచేయడం తాను అదృష్టంగా భావిస్తాన్నన్నారు. డివిజనల్ డిపిఆర్ విజయవాడ వారిచే జారీచేయడమైనది .

## సభా నియమాల ఉల్లంఘనకు పాల్పడిన కనకమేడలపై చర్యలు తీసుకోండి

### రాజ్యసభ చైర్మన్‌కు వి.విజయసాయి రెడ్డి ఫిర్యాదు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 (ప్రజాపాలన) :** రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్ర కుమార్‌పై తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ రాజ్యసభ చైర్మన్ ఎం. వెంకయ్య నాయుడుకు వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి సోమవారం రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఫిబ్రవరి 4న రాజ్యసభలో జరుగుతున్న చర్చలో మాట్లాడుతూ కనకమేడల చేసిన ప్రసంగం సభ నియమ నిబంధనలకు ఉల్లంఘన అవుతుందని అన్నారు. ఆయన తన ప్రసంగంలో చేసిన అనుచిత వ్యాఖ్య లను రాజ్యసభ రికార్డుల నుంచి తొలగించకపోవడం అత్యంత దురదృష్టకరమని తన ఫిర్యాదులో విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాల గురించి, అత్యున్నత స్థానాలలో ఉన్న వ్యక్తుల గురించి కనకమేడల చేసిన వ్యాఖ్యలు అత్యంత హానికరమైనవి. సభలో చర్చ జరిగే అంశం నుంచి పక్కకు మళ్ళుతూ ఆంధ్రప్రదేశ్‌లో శాసన వ్యవస్థల కార్యకలాపాలపైన, వ్యక్తులపైన కనకమేడల చేసిన అసహ్యమైన వ్యాఖ్యలు రాజ్యసభ రూల్ 238 (3), రూల్ 238 (5) ఉల్లంఘన అవుతుందని విజయసాయి రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అనుసరిస్తున్న విద్వేషపూరిత రాజకీయాలలో భాగంగానే కనకమేడల ప్రసంగాన్ని పరిశీలించాల్సి ఉంటుందని అన్నారు. ఇటీవల తెలుదేశం పార్టీకి చెందిన ఎంపీలు గౌరవ కేంద్ర హోం మంత్రిని కలిసి రాష్ట్రంలో మత సంఘర్షణలు జరుగుతున్నాయని ఇందుకు సాక్ష్యంగా 2016-17 మధ్య నాటి ఒక వీడియో క్లిప్‌ను ఆయనకు చూపుతూ కేంద్ర ప్రభుత్వాన్ని పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశారని అన్నారు. పాస్టర్ ప్రవీణ్ చక్రవర్తికి చెందిన ఆయన వీడియో క్లిప్ వాస్తవానికి 2016-17 మధ్య నాటిది. అప్పటికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అన్న వాస్తవాన్ని టీడీపీ ఎంపీలు హోం మంత్రి వద్ద దాచిపెట్టారని తెలిపారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నాయకుడిగా కనకనమేడలపై సత్వరమే తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ ఈ విషయాలను మీ (చైర్మన్) దృష్టికి తీసుకువస్తున్నట్లు ఫిర్యాదు లేఖలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి కనకనమేడల తన ప్రసంగంలో చేసిన విద్వేషపూరిత వ్యాఖ్యలు ఏ రూల్ ప్రకారం సభా నియమాలకు విరుద్ధమో వివరిస్తూ ఒక జాబితాను లేఖకు జత చేస్తున్నట్లు తెలిపారు. వీటిని పరిశీలించి ఆ సభ్యుడిపై తగిన చర్యలు తీసుకోవాలని లేఖలో విజయసాయి రెడ్డి రాజ్యసభ చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు.

## మితిమీరి పోయిన వైసీపీ దాడులు, దౌర్జన్యాలు

### రక్షణ కల్పించాలని చిత్తూరు జిల్లా ఎస్పీ బీజేపీ వినతి పత్రం

**చిత్తూరు, ప్రజాపాలన :** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోటీలో ఉన్న బీజేపీ అభ్యర్థులకు రక్షణ కల్పించాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి చిత్తూరు జిల్లా ఎస్పీని కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో వైసీపీ దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలు మితిమీరి పోయాయని ఆరోపించారు. వైసీపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందన్నారు. మంత్రి పెద్దిరెడ్డి నియోజకవర్గం పుంగనూరులో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. నామినేషన్ వేయకుండ ఎక్కడికక్కడ అభ్యర్థులపై దాడులు, దౌర్జన్యాలు హత్యాయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగాలని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. పోటీలో ఉన్న బీజేపీ అభ్యర్థులకు రక్షణ కల్పించాలని ఎస్పీకి వినతి పత్రం ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ కూడా దాగుడుమూతలు ఆడుతున్నారని విమర్శించారు. పాత నోటిఫికేషన్లు ఎందుకు రద్దు చేయలేదని ప్రశ్నించారు. నిమ్మగడ్డ మాటలకు చేతలకు పొంతన లేదన్నారు. ఇంత దౌర్జన్యం జరుగుతున్న, ఫిర్యాదులు చేస్తున్న.. వారిపై ఎస్ఈసీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. నిబంధనలను అతిక్రమించి పని చేస్తున్న అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్నించారు.

## కత్తితో బెదిరింపు... ఆపై చోరీ

**విజయవాడ ఫిబ్రవరి 8 (ప్రజాపాలన) :** కృష్ణా జిల్లా కొండపల్లి ఆర్య వైశ్య కళ్యాణ మండపం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ధార శిరీష నివాసంలో సోమవారం తెల్లవారుజామున దోపిడి జరిగింది. కర్రకు చివర కత్తి కట్టి ఇంట్లోకి ప్రధాన ద్వారం తెరిచి లోపలికి ప్రవేశించిన ఆగంతకుడు, బీరువాలోని సుమారు 300 గ్రాముల బంగారు నగలను అపహరించాడు. దొంగ ప్రవేశాన్ని గమనించిన ఇంటి సభ్యులు, అతడిని దొంగను అడ్డుకునే ప్రయత్నం చేసారు. దాంతో మీరు అరిస్తే శిరీషను చంపేస్తానని కత్తితో బెదిరించాడు. బయపడిన కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. డాక్టర్ శిరీష ఇటీవల ప్రాథమిక వైద్యాధికారిగా బదిలీపై వచ్చారు. ఆమె భర్త చెన్నైలో కార్డియాలజిస్ట్ గా పని చేస్తున్నారు. పోలీసులు అగంతకుడి వేలిముద్రలు సేకరించా, దర్యాప్తు చేస్తున్నారు.

## బ్యాలెట్ బాక్సులు సిద్ధం

**కర్నూలు ఫిబ్రవరి 8 (ప్రజాపాలన) :** నాలుగు విడతలుగా జరిగే పల్లెపోరు లో తొలి దశ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. నామినేషన్ల ఉపసంహరణతో తొలిదశలోని 193 గ్రామ పంచాయతీల్లో 52 ఏకగ్రీవమ్ కాగా మిగిలిన 141 పంచాయతీలకు బుధవారం ఉదయం 6.30 నుంచి మధ్యాహ్నం 3.30 వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ పంచాయతీల్లో ఎన్నికల బరిలో 389 మంది అభ్యర్థులు నిలిచారు. వీరికి ఇప్పటికే గుర్తులు కేటాయించడం, ప్రచారం చేయడం అన్నీ పూర్తయ్యాయి. 1922 వార్డులకు నామినేషన్లు దాఖలవ్వగా, ఒకే నామినేషన్ సమర్పించి ఏకగ్రీవమైనవి 722 వార్డులున్నాయి. వీటితోపాటు అసలు నామపత్రాలే సమర్పించని వార్డులు ఆరు ఉన్నాయి. ఇవిపోనూ 1194 వార్డు స్థానాలకు అదే రోజు ఎన్నికలు జరగనున్నాయి. బరిలో 2,645 మంది అభ్యర్థులు ఉన్నారు. మరోవైపు ఎన్నికలు జరిగే ఆయా గ్రామాలకు బ్యాలెట్ బాక్సులు తరలించినట్లు అధికారులు తెలిపారు.. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

## ఆలయ ప్రాంగణంలో సఖీ బాబా దారుణ హత్య

**లక్నో ఫిబ్రవరి 8 (ప్రజాపాలన) :** కాళికా మాత అవతారంగా చెప్పుకుంటూ చీర, గాజులు ధరించే సఖీ బాబాగా పేరొందిన పూజారి ఆలయ ప్రాంగణంలోనే దారుణ హత్యకు గురైన ఘటన యూపీలోని బదౌన్ జిల్లాలో జరిగింది. ఇస్లాంనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం వెలుగుచూసిన ఈ ఉదంతం కలకలం రేపింది. మృతుడిని గత 20 ఏండ్లుగా ఆలయంలో పూజాదికాలు నిర్వహిస్తూ సఖీ బాబాగా పేరొందిన జై సింగ్ యాదవ్ (75)గా గుర్తించారు. నిందితుడు రాంవీర్ యాదవ్ పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు.సఖీ బాబాను కలిసేందుకు శనివారం జై సింగ్ యాదవ్ ఆలయానికి వచ్చాడని, ఓ వ్యవహారంపై ఇద్దరి మధ్యా మాటామాటా పెరగడంతో యాదవ్ కత్తితో సఖీ బాబాను పొడిచి పరారయ్యాడని చెప్పారు. యాదవ్‌ను పట్టుకునేందుకు గ్రామస్తులు ప్రయత్నించినా దొరకలేదని పోలీసులు తెలిపారు. నిందితుడిపై హత్య కేసును నమోదు చేసిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకునేందుకు మూడు బృందాలను ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలోనే ఏర్పాటు చేసిన ఇంటిలో సఖీ బాబా ఒంటరిగా ఉండేవారని ఎస్పీ సంకల్ప్ శర్మ చెప్పారు. పరారీలో ఉన్న నిందితుడిని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, పూర్తి వివరాలు తర్వాత వెల్లడిస్తామని పేర్కొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో స్పీకర్ తమ్మినేని బెదిరింపు

### శ్రీకాకుళం ఎస్పీకి కూన రవికుమార్ ఫిర్యాదు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 08 (ప్రజాపాలన) :** అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం పంచాయతీ ఎన్నికల్లో భయోత్పాతాన్ని సృష్టిస్తున్నారని టీడీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ అధ్యక్షుడు కూన రవికుమార్ ఆరోపించారు. ఆదివారం ఆమదాలవలస మండలం తొగరాం గ్రామస్థులతో కలిసి శ్రీకాకుళం ఎస్పీ అమిత్ బర్దర్‌కు ఫిర్యాదుచేశారు. తొగరాం పంచాయతీలో స్పీకర్ తమ్మినేని వాణిశ్రీని సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దించుతున్నారని చెప్పారు. సర్పంచ్‌గా నామినేషన్ వేసేందుకు సిద్ధమవుతున్న తమ్మినేని శ్యామలరావు, తమ్మినేని అమర్‌నాథ్ కుటుంబసభ్యులపై స్పీకర్, అతని అనుచరులు బెదిరింపులకు దిగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# ప్రశాంతంగా నామినేషన్ల పర్వం

## సర్పంచి 18 వార్డు సభ్యులు 100



**కారంపూడి, ప్రజాపాలన :** గ్రామ పంచాయతీ ఎన్నికల హడావుడి మండలంలో హోరాహోరీగా జరిగింది గ్రామ పంచాయతీ ఎన్నికలే కీలకం అని, గ్రామాలలో కీలక పాత్ర పోషిస్తున్న నాయకులు సత్తా చాటుకునేందుకు గ్రామాలలో ఓటర్ల అభ్యర్థిస్తూ నామినేషన్లను ప్రశాంతంగా అభ్యర్థులు వేసుకున్నారు. సమస్యలు వద్దని అందరూ ఐకమత్యంగా ఉండాలని కోరుకుంటూ గ్రామాలలో ఓటర్లను ప్రాధేయ పడుతూ నామినేషన్ల పర్వం సోమవారం అట్టహాసంగా జరిగింది.

మండలంలో సోమవారం సర్పంచ్ పదవులకు 18 నామినేషన్లు ,వార్డు సభ్యులకు 100 నామినేషన్లు అందినట్లు ఎంపీడీవో బాలునాయక్ విలేకరులకు తెలిపారు. కారంపూడి, ఒప్పిచర్ల, మిరియాల, పెద్దకొదమ గుండ్ల, గాదేవారిపల్లి నామినేషన్ కేంద్రాలను ఎంపీడీవో, తాసిల్దార్ ప్రసాదరావు పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఎస్సై రవికృష్ణ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

మండలంలో ఈ నెల 17వ తేదీన జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు రాజకీయ పార్టీ నాయకులు భారీ స్థాయిలో నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలుస్తుంది.

గత మూడు రోజుల నుండి అభ్యర్థుల నుంచి 15 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ అభ్యర్థులుగా నలభై ఎనిమిది నామినేషన్లు దాఖలు కాగా, 158 వార్డులకు సంబంధించి 235 వార్డ్ సభ్యుల నుంచి నామినేషన్లు దాఖలయ్యాయి. అయితే గ్రామ పంచాయతీ, వార్డు సభ్యులకు మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడంతో మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# మోటార్ వాహనానికి భీమా తప్పని సరి

## యంవి ఇన్స్పెక్టర్ జి సంజీవ్ కుమార్



**గన్నవరం, ఫిబ్రవరి 8, ప్రజాపాలన :** రవాణా వాహనాలకు భీమా తప్పనిసరిగా ఉండాలని ప్రమాదం జరిగిన ప్పు డు ప్రమాదానికి గురైన వ్యక్తికి వాహనాలకు ఆర్థికపర మైన సహాయం అందించడానికి భీమా సహాయపడు తుందని యంవి ఇన్స్పెక్టర్ జి సంజయ్ కుమార్ అన్నారు. స్థానిక గన్నవరం లోని వాహనాల సామర్థ్యపు తనిఖీ కేంద్రం నందు సోమవారం నాడు 32వ జాతీ య రహదారి భద్రత మాసోత్సవాలు పురస్కరిం చు కొని వాహన డ్రైవర్లతో ఏర్పాటుచేసిన కార్యక్రమం లో వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. యంవి ఇన్స్పెక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వలన చాలా మంది మరణిస్తున్నార ని అటువంటి సమయంలో వాహనాలకు భీమా చేయకపోవడం వలన ఆర్థిక సహాయం అందే అవకాశం కోల్పోతున్నారన్నారు. ప్రతి వాహనానికి భీమా పథ కం తప్పనిసరిగా ఉండాలని ఆయన తెలిపారు. వాహనాలు భీమా చెయ్యడం వలన రోడ్డు ప్రమాదాలకు గురైనప్పుడే కాకుండా వాహనాలు దొంగిలించబడిన లేదా విపత్తుల వలన జరిగే నష్టం నుండి ఆర్థిక సహా యంగా భీమా నిలుస్తుందన్నారు. వాహనాలు నడిపే వారు చట్టాలకు లోబడి వాహనాలు నడిపితే ప్రమా దాల సమయంలో భీమా పూర్తిస్థాయిలో అందుతుం దన్నారు. ఏదైనా వాహనం ప్రమాదానికి గురైనప్పుడు వాహనానికి భీమా కలిగి ఉండకపోతే యాక్సిడెంట్ కు గురైన వ్యక్తికి కోర్టు ద్వారా ఇప్పించే భరణం వాహ న యజమానులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉం టుందన్నారు. వాహన యజమానులు భరణం చెల్లిం చపోతే ఏడు సంవత్సరాల జైలు శిక్ష అనుభవించా ల్సి ఉంటుందన్నారు. వాహనానికి భీమా కలిగివున్న కూడా మాదక ద్రవ్యాలు సేవించిన మద్యం మత్తులో వాహనం నడుపుతూ రోడ్డు ప్రమాదానికి గురైన, ఉద్దే శపూర్వకంగా చేసిన కూడా భీమా వర్తించదన్నారు. వాహనచోదకులు వాహనాలు నడిపేటప్పుడు అప్ర మత్తంగా ఉంటూ వాహనాలను నడపాలని ఆయన కోరారుఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అ ధికారి కె ఎస్ ఎన్ ప్రసాద్, వివిధ భీమా సంస్థలకు చెం దిన మేనేజర్లు కే ప్రశాంత్, గిరి, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఆంధ్ర హక్కు

## డాక్టర్ పి పూర్ణచంద్రరావు ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ జాతీయ ఐక్యవేదిక అధ్యక్షులు

**గుంటూరు. ప్రజాపాలన :** బివిశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పైన కేంద్ర ,రాష్ట్ర రాజకీయ డ్రామాలు మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఆంధ్ర ప్రజల తరపున ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ జాతీయ ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కోసం ఆంధ్ర ప్రజలు ఎన్నో పోరాటాలు చేసి, 32 మంది ఆత్మ బలిదానాలు తర్వాత ఆంధ్ర హక్కుగా సాధించుకున్నారు. భారత్ లోనే ఒక పెద్ద ఉక్కు ఫ్యాక్టరీ గా లాభాలతో నడుస్తున్న ఈ విశాఖ స్టీల్స్‌లో 32 వేల మంది ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. ఇంకా భూములిచ్చినబి బిరైతులకు దాదాపు 16 వేల మందికి ఉద్యోగాలు రావాల్సి ఉన్నది. ఈ స్టీల్ ప్లాంట్ ను నమ్ముకొని ప్రత్యక్షంగా ,పరోక్షంగా విశాఖ ప్రాంతంలో లక్ష కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు కలసి లోపాయికారి ఒప్పందం చేసుకొని ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పడానికి సిద్ధపడుతున్నట్లుగా ప్రజలు భావిస్తున్నారు. వారు ఎంతో ఆవేదన చెందుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల పైన బిజెపి ప్రభుత్వం కక్ష కట్టినట్టుగా తెలుస్తున్నది. అందుకు సాక్ష్యం రాష్ట్రం విడిపోయినప్పుడు పది సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామని నేటికీ ఇవ్వలేదు. అమరావతి రాజధాని కి తగినంత



బడ్జెట్ కేటాయిస్తామని ఇవ్వలేక పోతున్నారు. పోలవరం ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని పూర్తి చేస్తామని చెప్పి నేటికీ బిబడ్జెట్ లో గాని పెట్రోల్, డీజిల్ ధరలపైన విపరీతంగా పెంచుతూ దుర్మార్గమైనబి బిపరిపాలన కొనసాగించడం మంచి పరిపాలన కాదని ప్రజల తరపున తెలియజేస్తున్నాం. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయబి లేకపోతున్నారు. బిఒకపక్క ఎస్సీ, ఎస్టీ ,బిసి, మైనార్టీల పైన మహిళలపై దాడులు కనివిని ఎరుగని రీతిలో పెరిగిపోతున్నాయి, భూ కబ్జాలుబి బిదోపిడిలు పెరిగి పోతున్నాయి. ఇలాంటి పరిపాలన కొనసాగించడం రాష్ట్ర ప్రభుత్వానికి మంచి సంస్కృతిబి బికాదని బి జాతీయ ఐక్యవేదిక ద్వారా తెలియజేస్తునమని డాక్టర్ పొనుగుపాటి పూర్ణచంద్రరావు ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ జాతీయ ఐక్యవేదిక అధ్యక్షులు అన్నారు.

# గుడిమెట్ల గ్రామంలో భారీగా దొరికిన మద్యం నిల్వలు



**చందర్లపాడు, ఫిబ్రవరి 8 ప్రజా పాలన :** మండలపరిధిలోగుడిమట్ల గ్రామంలో భారీగా దొరికిన మద్యం నిల్వలు పోలీసుల అదుపులో నిధులు నిందితులను కాపాడటానికి ప్రయత్నాలు చేస్తున్నా రాజకీయ నాయకులు గుడిమెట్ల పంచాయతీ ఎన్నికల్లో లో గ్రామ నాయకు లకు సంబంధించిన సర్పంచ్ అభ్యర్థి బంధువులు మద్యం తరలిస్తుండగా చాకచక్యంగా వలపన్ని పోలీసు లు పట్టుకున్నట్లు సమాచారం అయితే వారు నిత్యం వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం కానీ మద్యం వ్యా పారం చేసే వారిని కేసు నమోదు చేసి పెట్టటం జరుగుతున్నది కానీ దానికి భిన్నంగా నిందితులను వదిలి పెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం ఇదే జరిగితే మరల మద్యం వ్యాపారం చేయడం మద్యం సేవించడం వల్ల గ్రామాల్లో అలజడి రేగి ప్రమాదం ఉం ది గౌరవనీయులైన జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు డి .ఎస్.పి నాగేశ్వర్ రెడ్డి గారు రూరల్ సిఐ సతీష్ చంద ర్లపాడు ఎస్ ఐ ఈ విషయంపై తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు పట్టుబ డిన వ్యక్తి ఒకరు గుడిమెట్ల వార్డు అభ్యర్థి కావడం గమనార్హం.



**కృష్ణాజిల్లా కలెక్టర్‌గా రెండు సంవత్సరాలు విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా ఇంతియాజ్‌కి అభినందనలు తెలిపిన డాక్టర్ వెలగా జోషి,స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ..**

# స్వామివారి హుండీ లెక్కింపు..

**గన్నవరం, ఫిబ్రవరి 8 (ప్రజాపాలన) :** హనుమాన్ జంక్షన్ లోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి హుండీలను సోమవారం లెక్కించగా 80,750 రూపాయలు వచ్చినట్లు దేవాలయ ఇ. ఓ, గుంటక శివనాగిరెడ్డి తెలిపారు. ఇది 90 రోజుల ఆదాయమని చెప్పారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో బాపులపాడు మాజీ సర్పంచ్ కాకాని అరుణ, ధర్మకర్త తవ్వా పూర్ణ,సీనియర్ అసిస్టెంట్ ఆరేపల్లి శివరాం ప్రసాద్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని గన్నవరం గ్రూప్ దేవాలయాల కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

# అంబేద్కర్ విగ్రహం చేతిని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

## వైసీపీఎస్సీ సెల్ నాయకులు



**నరసరావుపేట. ప్రజాపాలన :** దుర్గి మండలం ముట్లు కూరు గ్రామంలో భారతరత్న బి ఆర్ అంబేద్కర్ విగ్రహం చేతిని ధ్వంసం చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని వారికి చట్టపరమైన శిక్ష విధించాలని నరసరావుపేట వైసిపి ఎస్సీ సెల్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నరసరావుపేట వైసీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో విగ్రహాలను ధ్వంసం చేస్తున్న నిందితులను గుర్తించి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటువంటి దాడులు మరలా పునరావతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకో వాలని కోరారు .విగ్రహాలపై దాడి చేయటం పిరికిపంద చర్య అని అన్నారు. నరసరావుపేట పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లెల అశో క్, రొంపిచర్ల మండలం అధ్యక్షులు గుండాల రాకేష్, మాజీ కౌన్సిలర్ చల్లగుండ్ల సతీష్, బుదాల కళ్యాణ్, పాతర్ల చిన్న, పంగులూరి విజయ్ కుమార్ , బొమ్మ బాబు, పరుచూరి సురేష్, మేరి బాబు, ఏను బర్ల శాంతి కుమార్,గెరా ధర్మారావు, నగేష్ పాల్గొన్నారు.

# మద్యం లారీని పట్టుకున్న పోలీసులు





**గుడివాడ, ఫిబ్రవరి 8 (ప్రజాపాలన) :** కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ వద్ద గన్నవరం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఎస్ఐ దుర్గాప్రసాద్ రావు ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. గుడివాడ తరలిస్తున్న ఎండిపిఎల్ అక్రమంగా తరలిస్తున్న నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. సుమారు 45 కేసులు, సుమారు 8 లక్షలు రూపాయలు విలువ చేసే మద్యం ఉందన్నారు. ఇక ఢిల్లీ నుండి రాజమండ్రికి ఆపిల్ లోడు తో వెళ్తున్న లారీలో తరలిస్తున్న మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యం లారీ నుండి హనుమాన్ జంక్షన్ వద్ద దించుకుని గుడివాడకు తరలించే ఆలోచనలో బైక్ మీద ఫాలో అవుతున్న వ్యక్తిని ఎస్ఐ తన టీమ్ తో తనిఖీలు నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున పట్టుబడిన మద్యం పట్టుకున్నట్లు అడిషనల్ కమీషనర్ మోకా సత్తిబాబు వివరించారు. ఎస్ ఐ దుర్గప్రసాద్ ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని లారీని స్వాధీనం చేసుకున్నారు. గన్నవరం స్టేషన్ కి తరలించినట్లు తెలిపారు. ఎస్ ఐ , సిబ్బందిని సత్తిబాబు అభినందించారు. .


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 9 ఫిబ్రవరి 2021

# న్యాయం దూరం..!

సర్వసత్తాక గణతంత్ర దేశంగా అవతరించి ఏడు దశాబ్దాలు దాటినా ప్రజలకు, ముఖ్యంగా బాధితులకు సత్వర న్యాయం అందని ద్రాక్షేనని రిపబ్లిక్‌డే సమయాన వెల్లడి చేసిన ఇండియన్ జస్టిస్ రిపోర్టు తేటతెల్లం చేసింది. మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానం, నిధులు, సిబ్బంది కొరత ఇత్యాది సమస్యలు 'సత్వర న్యాయ' లక్ష్యానికి అడ్డంకి కాగా కేంద్రంలో బిజెపి వచ్చాక ఏకంగా రాజ్యాంగానికే గండి పడటంతో ప్రజలకు న్యాయం అత్యంత ప్రమాదంలో పడింది. నయా-ఉదారవాద చట్రంలో చేస్తామంటున్న న్యాయ సంస్కరణలు ప్రజలను న్యాయానికి ఇంకా దూరం చేస్తాయి. టాటా ట్రస్ట్ ఆధ్వర్యంలో తాజాగా 2020 ఏడాది రిపోర్టు విడుదలైంది. జ్యుడీషియరీ, పోలీస్, జైళ్లు, న్యాయ సహాయం తదితర అంశాలను 18 పెద్ద, మధ్యతరహా, చిన్న రాష్ట్రాల్లో పరిశీలించి వివరాలను పొందుపర్చింది. ప్రజలకు న్యాయం అందే విషయంలో అథమ స్థానంలో ఉన్న ఐదు పెద్ద రాష్ట్రాల్లో నాలుగు బిజెపి ఏలుబడిలోనివే. దారుణంగా ఉన్న రాష్ట్రాలు వరుసగా కర్నాటక, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్. వీటిలో బెంగాల్ మినహా తక్కినవన్నీ బిజెపి అధికారం చెలాయిస్తున్నవే. మహిళలపై అత్యాచారాలు జరిగితే బాధితులు హిందువులు కాదు కదా అని బరితెగించే, బిజెపి, మోడీ తమ బ్రాండ్ అంబాసిడర్‌గా సెలవిచ్చే యోగి ఆదిత్యనాథ్ రాజ్యం చేస్తున్న యు.పి ప్రజలకు న్యాయం అందించడంలో ఘోరంగా ఉండటం గమనార్హం.

ప్రధాని మోడీ పాల్గొన్న ఒక సమావేశంలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఒకరు అన్ని కోర్టుల్లో కొండలా పెరిగిపోతున్న పెండింగ్ కేసులపై కళ్లనీళ్లు పెట్టుకున్నారు. ఆ తర్వాతైనా స్థితిగతులు మారాయా అంటే లేనే లేదని 'జస్టిస్ రిపోర్టు' కుండబద్దలు కొట్టింది. హైకోర్టుల్లో 47 లక్షలు, జిల్లా కోర్టుల్లో మూడున్నర కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని స్టడీ తేల్చింది. ఇంతగా కేసులు పెండింగ్ పడటానికి కారణం సరివడ మౌలిక సదుపాయాలు లేకపోవడమే. జడ్జిలు మొదలుకొని సబార్డినేట్ స్టాఫ్ వరకు పోస్టుల భర్తీ ఏళ్ల తరబడి జరగట్లేదు. మంజూరైన పోస్టులు ఖాళీ పెట్టడం ఒక ఎత్తయితే, అవసరాలకు తగ్గట్టు పోస్టులు పెంచకపోవడం మరొక ఎత్తు. 1987లో లా కమిషన్ ప్రతి 20 వేల జనాభాకు ఒక జడ్జి ఉండాలని సిఫారసు చేయగా, మూడు దశాబ్దాల అనంతరం చూసినా సగటున 50 వేల మందికి ఒకరున్నారు. బీహార్, బెంగాల్, తెలంగాణ, యు.పి లో లక్ష మందికి ఒక జడ్జి ఉన్నారు. నేషనల్ పోలీస్ కమిషన్ 1981లో చేసిన సిఫారసు ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి 150 చదరపు కిలోమీటర్లకొక పోలీస్‌స్టేషన్ ఉండాలి. రాజస్థాన్ వంటి చోట్ల 695 చదరపు కిలోమీటర్లకొక స్టేషన్ ఉంది. జైళ్లు సైతం కిక్కిరిశాయి. జైళ్లల్లో ఉన్న వారిలో సగం మంది అండర్ ట్రైలర్లు. జైళ్లలో మూడింట ఒక వంతు పోస్టులు ఖాళీ.

బాధితులకు లీగల్ ఎయిడ్ దారుణంగా ఉంది. 25 శాతం మందికి కూడా ప్రభుత్వపరంగా న్యాయ సహాయం అందట్లేదు. జ్యుడీషియరీ, పోలీస్, ప్రిజన్స్, లీగల్ విభాగాల్లో ఎస్.సి, ఎస్.టి, మహిళల శాతం చాలా తక్కువ. ఆంధ్రప్రదేశ్‌లో జ్యుడీషియరీలో దేశంలోనే అతి తక్కువ మహిళలు (19 శాతం) ఉన్నారు. ఎ.పి కింది కోర్టుల్లో అత్యధికంగా 70 శాతానికిపైగా సిబ్బంది ఖాళీలున్నాయి. కేంద్రంలో బిజెపి వచ్చాక బాధితులకు న్యాయం సంగతేమో, ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల ఉల్లంఘన సాగుతోంది. వ్యవసాయ చట్టాల రద్దు కోరుతూ ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్యమిస్తున్న రైతులను నిలువరించేందుకు ఇనుప మేకులు, ఇనుప బారికేడ్లు, సిమెంట్ దిమ్మెల ప్రయోగం ప్రభుత్వ కర్కశానికి నిదర్శనం. బిజెపి పాలిత రాష్ట్రాలతోపాటు కొన్ని ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న చోట ప్రజా ఉద్యమాలపై, ప్రభుత్వ వ్యతిరేక నిరసనపై అమలు చేస్తున్న నిర్బంధంతో మానవ, ప్రజాతంత్ర హక్కులు కాలరాయబడుతున్నాయి. ప్రజలకు న్యాయం అందించే విషయంలో ఆంధ్రప్రదేశ్ 12వ స్థానానికి తగ్గడం ఈ సందర్భంగా ప్రస్తావించాలి. ప్రభుత్వమూ తగు దిద్దుబాటు చర్యలు చేపట్టాలి. బాధితులకు న్యాయం అందించాల్సిన బాధ్యత పాలకులది. సత్వరం న్యాయం అందించలేకుంటే జరిగేది ప్రజలకు అన్యాయమే.

## నీకు, పుట్టగతులుండవు!

ఆత్మీయ పుష్పాలను పరచి
ఆహ్వానించి
అరమరికలు లేకుండా
విని పల్లవించాల్సిన వేళ
కాఠిన్య పుష్పాలను పేర్చి
నీ గుండె చుట్టూ
కందకాలు తవ్వుకుంటున్నావు-
రాదారి బంగ్లాకు
దారులన్నీ మూసుకుంటున్నావు-
అధికారమత్తతతో
ఒంటరివై
నీకు నీవే
బంధించుకుంటున్నావు!
దేశం దేహాన్ని
కందకాలమయం
చేద్దామనా? చేయగలవనా?

నేల ఒడిలో
ప్రకృతి బడిలో
జీవితాన్ని నిరంతరం
తీర్చిదిద్దుకుంటున్న,
వందమంది సచేతనులైనా
సరితూగని
దార్శనికత నిండిన
అజాతశత్రువుని-
హాలికుని-
పరిహాసానికైనా తప్పుపట్టకు,
కలలో కూడా హాని తలవకు,
నీకు, పుట్టగతులుండవు!

నియంతల అంతిమ ఘట్టాలు
చరిత్ర తెరపై హెచ్చరిస్తున్నా
గుత్తపెట్టుబడి రోబోట్ వి!
అందునా
పరశుడి వారసుడవి!
నాజీలకే పాఠాలు చెప్పగల
వాడివి!!
ఇంగితం నీ జ్ఞానపు పొలిమేరల్లో
ఉండదు!
ప్రజల మీద మమకారమూ
వాత్సల్యమూజి
నీ నిఘంటువులోనే ఉండదులే,
ఏదో, ఆశ చావక చెప్పడం!

- శ్రీ కృష్ణ

# తారాస్థాయికి చేరిన మోడీ ప్రభుత్వ చిత్తభ్రమ

మన సమిష్టి జాతీయ స్ఫూర్తి ఎంత బలహీనంగా ఉందో, ఎంత అభద్రతతో ప్రభుత్వం ఉన్నదో విదేశాంగ మంత్రి, ఆయన సహచరులు పెట్టిన ట్వీట్లు వెల్లడిస్తున్నాయి. మన పిరికిపంద సెలబ్రిటీల మాదిరిగా కాకుండా ఆ బార్బడోస్ గాయని స్వేచ్ఛగా, స్వతంత్రమైన వ్యక్తిగా తన భావాలను ఉన్నవాటిని ఉన్నట్టు వెల్లడించింది. దానికి ప్రభుత్వం, పాలక పార్టీ ప్రతిస్పందించిన తీరే దురుద్దేశపూర్వకంగా ఉంది. ఆ ప్రతిస్పందనలో ఆత్మవిశ్వాసం ఎక్కడా కనపడలేదు సరికదా, చిత్తభ్రమ కూడా వ్యక్తం అవుతోంది.

మొన్న (2.2.21) రాత్రి మన బలమైన, భద్రంగా ఉన్న, స్వంత కాళ్ళ మీద నిలబడగలిగిన మేరా భారత్ మహాన్ - ఒక్క ముక్కలో చెప్పాలంటే- మన ఆత్మనిర్భర భారతం-బ్రహ్మాండంగా ఉందన్న నిశ్చింతతో నేను హాయిగా నిద్రపోయాను. తీరా తెల్లవారి లేచి చూతును కదా...మన భద్రత, మన స్వావలంబన యావత్తూ ఒక విదేశీయురాలి ఒకే ఒక ట్వీట్ దెబ్బకు పునాదులతో సహా కదిలిపోయిందని గమనించాను. అయితే, మళ్ళీ నిన్న సాయంత్రానికి నా భయాలూ, ఆందోళనలూ కాస్త తగ్గు ముఖం పట్టాయి. ఎల్లప్పుడూ నిజాలను మాత్రమే ప్రవచించే మన విదేశాంగ మంత్రిత్వ శాఖ నుండి విడుదలైన ఓ ప్రకటన, ఎప్పటికీ గౌరవనీయుడైన మన హోం మంత్రి గారు చేసిన ఓ ట్వీట్, అన్నిటికీ మించి మహా ఘనత వహించిన, దార్శనికత గలిగిన రాజకీయ సిద్ధాంతవేత్తలు అక్షరు కుమార్, సచిన్ టెండూల్కర్ వెలిబుచ్చిన గంభీరమైన భావాలు నాకు నిబ్బరాన్ని కలిగించాయి. దాంతో మన దేశ గౌరవం, స్వావలంబన చెక్కుచెదరకుండా ఉన్నాయన్న ధైర్యం నాకు కలిగింది. నిన్న రాత్రి నిశ్చింతగా నిద్రపోయాను.

నేను మామూలుగా ఎప్పుడూ వెటకారంగా మాట్లాడను. అది నా నైజమూ కాదు. కాని మన ప్రభుత్వం, దానికి దన్నుగా ఉండే దద్దమ్మలు ... రిహాన్నా అనే ఒక మహిళ చేసిన ఓ చిన్న ట్వీట్ కి ప్రతిస్పందించిన తీరు చూస్తే మాత్రం... వ్యంగ్యంగాను, వెటకారంగాను మాట్లాడితేనే న్యాయంగా ఉంటుందనిపిస్తోంది. వాళ్ళ ప్రతిస్పందన వంచనాపూరితంగా, ఏమాత్రమూ నిజాయితీ లేకుండా ఉండడమే కాదు. వాళ్ళు ఉచితానుచితాలను కూడా కోల్పోయారు. ఇప్పుడు మన జాతీయతా స్ఫూర్తి ఎంత బలహీనమైన భుజస్కందాల మీద నిలబడి వున్నదో మన దేశ గౌరవం గురించి, ప్రజల సంఘీభావం గురించి, పట్టుదల గురించి కూడబలుక్కుని వాళ్ళు చేసిన వ్యాఖ్యానాలు వెల్లడిస్తున్నాయి.

'మంచి'కి అంతిమ వీడ్కోలు పలుకుతూ 'చెడు' చెప్పేదానినే 'వంచన' అంటారని 17వ శతాబ్దపు ఫ్రెంచి రచయిత 'లా రాష్ ఫౌకాల్డ్' చెప్పిన మాట చాలా ప్రసిద్ధికెక్కింది. ప్రస్తుత సందర్భానికి ఈ సుభాషితం అతికినట్టు సరిపోతుంది. 2020 అమెరికన్ అధ్యక్ష ఎన్నికల సమయంలో మన ప్రధాని నరేంద్ర మోడీ ఆ దేశపు వ్యవహారాల్లో చాల ఎక్కువగా తల దూర్చి భారతీయ మూలాలున్న అమెరికన్ ఓటర్లను డొనాల్డ్ ట్రంప్‌కు ఓట్లు వేయమని చెప్పాడు. దశాబ్దాల తరబడి మన దేశ ప్రధానులు అక్కడి అన్ని పార్టీలకూ సమ దూరం పాటిస్తూ వచ్చారు. ఇప్పుడు నరేంద్ర మోడీ ఆ విధానానికి నీళ్ళొదిలారు. ఇంతకన్నా తెలివితక్కువతనం ఇంకొకటి ఉండదు. ఇది తీవ్రంగా బెడిసి కొడుతుంది కూడా. భారత దేశంలో రైతులు సాగిస్తున్న నిరసనోద్యమం గురించిన ప్రచురితమైన ఒక వ్యాసాన్ని బార్బడోస్‌కు చెందిన ఒక గాయని ప్రస్తావించడమే అనవసర జోక్యం అయితే అమెరికన్లు ఎవరిని అధ్యక్షుడిగా ఎన్నుకోవాలో ఒక భారతదేశ ప్రధాని చెప్పడం అంతకన్నా మితిమీరిన, అనవసర జోక్యం కాదా? ఆ రోజున హ్యూస్టన్‌లో ట్రంప్ పక్కనుండగా మోడీ ఏం చెప్పారో గుర్తుకు తెచ్చుకుంటే, ఇక ఏ విదేశీయుడినీ అనవసర జోక్యం అంటూ విమర్శించే హక్కే మనకు లేదని స్పష్టం అవుతుంది.

ఇక మన హోం మంత్రి చేసిన ట్వీట్ ప్రభుత్వపు వంచనా శిల్పానికి అద్దం పడుతుంది. పాలక పార్టీ యొక్క ఐ.టి సెల్‌ను ఏర్పాటు చేసినదీ, దానిని పర్యవేక్షించేదీ ఆ పెద్దమనిషే. వాస్తవాలను తలకిందులు చేయడంలో, వక్రీకరించడంలో అందెవేసిన చెయ్యి. అటువంటి వ్యక్తి "ప్రచారం కోసమే ఇదంతా చేస్తున్నారని" ఇతరులపై ఆరోపించడం అంటే గురివింద గింజ సామ్యమే గుర్తుకొస్తోంది. మతం, కులం భాష, ప్రాంతం పేర విభేదాలను, విద్వేషాలను రెచ్చగొట్టి ఆ విద్వేషాల మధ్య పైకెదిగిన రాజకీయ నాయకుడు ఇప్పుడు దేశం ఐక్యంగా ఉండాలని ప్రబోధించడం చూస్తే "దొంగే దొంగ దొంగ అని అరిచినట్టు" అనిపించడంలేదూ.

ఇంకోపక్క మన విదేశాంగ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన చేసింది. ఆ ప్రకటన మొదలుపెట్టడమే ఒక అబద్ధంతో మొదలైంది. పార్లమెంటులో పూర్తి స్థాయిలో చర్చలు జరిగిన తర్వాతే వ్యవసాయ చట్టాలు ఆమోదించబడ్డాయట! వాస్తవానికి వ్యవసాయ రంగంలో తీవ్ర మార్పులకు దారి తీసే ఈ చట్టాలను ముందు రాష్ట్రాలలో చర్చించి వుండాలి. అలా చేయలేదు. వీటిని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పరిశీలనకు పంపి వుండాలి. అదీ




జరగలేదు. ఈ పద్ధతులను లెక్కచేయకపోవడమే కాదు, మోడీ ప్రభుత్వం మరీ బరితెగించింది. రాజ్యసభలో ఓటింగ్ పెట్టడానికి, అనుకూలురెవరో, వ్యతిరేకిస్తున్నదెవరో లెక్కించడానికి నిరాకరించింది. ఇది పార్లమెంటును అపహాస్యం చేయడమేనని, ఈ బిల్లుల్లో మంచి, చెడు ఏమిటన్నది చర్చ జరిగేబదులు కేవలం మంద బలంతో ఆమోదింప జేసుకున్నారని ప్రతాప్ భాను మెహతా అప్పుడే రాశారు.

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అక్కడితోనే పరిమితం కాలేదు. ప్రభుత్వం రైతుల ఆందోళనల విషయంలో స్పందిస్తున్న తీరు భారతదేశ ప్రజాతంత్ర, రాజకీయ విలువలకు అనుగుణంగా ఉందని (!) ప్రకటించింది. చాలా ఇతర సందర్భాలలో మాదిరిగానే ఈ రైతుల ఆందోళన విషయంలోనూ మోడీ ప్రభుత్వం పార్లమెంటు లోపల, వెలుపల కూడా మోసపూరితంగానే వ్యవహరించింది. ఈ చట్టాలను ఈ విధంగా అడ్డగోలుగా ఆమోదింపజేసుకుని వుండకపోతే ఇంత తీవ్ర స్థాయిలో ఆందోళనలు బహుశా తలెత్తివుండేవి కావేమో. ఇక శాంతియుతంగా నిరసనలు తెలియజేస్తున్న ఆందోళనాకారులను ఖలిస్తానీయులని ముద్ర వేయడం, దేశ రాజధాని చుట్టూ రోడ్లపై మేకులు దిగ్గొట్టి, ఇనుప కంచెలు అడ్డం పెట్టి అడ్డుకునేందుకు ప్రయత్నించడం, ఒక జిల్లా తర్వాత మరొక జిల్లాకు ఇంటర్నెట్ సౌకర్యాన్ని నిలిపివేయడం, పాత్రికేయుల మీద వరసపెట్టి ఎఫ్ఐఆర్‌లను బనాయించడం, ప్రభుత్వ అత్యాచారాలను విమర్శిస్తున్న వారి ట్విట్టర్ ఖాతాలను నిలుపుచేయాలని ట్విట్టర్ నిర్వాహకులపై ఒత్తిడి పెంచడం- ఇవన్నీ మోడీ ప్రభుత్వం ఎంత సొంపుగా, ఎంత గొప్పగా "భారతీయ ప్రజాస్వామ్య విలువలను" నిలబెడుతోందో చెప్పకనే చెప్తున్నాయి.

నిన్నటి దాకా నాకు ఆ రిహాన్నా ఎవరో తెలియదు. నాకే కాదు, బహుశా మన హోం మంత్రికి గాని, విదేశాంగ మంత్రికి గాని ఆమె గురించి తెలిసివుండదు. ఒకసారి తెలిశాక, ఆమె ట్విట్టర్ అనుయాయులు 10 కోట్ల మందికీ చెల్లు పెట్టడానికే అన్నట్టు భారతదేశంలో పెద్ద సంఖ్యలో ట్విట్టర్ ఫాలోయింగ్ ఉన్న సెలబ్రిటీలనందరినీ రంగంలోకి దించారు. దాంతో సినీ తారలూ, ప్రముఖ క్రీడాకారులూ పోటీలు పడి ప్రభుత్వాన్ని సమర్ధిస్తూ ట్వీట్లు మొదలుపెట్టారు. ఆ ఊపులో అవే పదాలను, అవే హ్యాష్‌టాగ్‌లను అందరూ వాడేశారు కూడా.

ఇక విదేశీయురాలు పెట్టిన ఆరే ఆరు పదాలున్న ట్వీట్‌కు ప్రభుత్వం స్పందించిన తీరు ఏమాత్రం నిజాయితీ లేకుండా, కపటంతో నిండి, వాస్తవాలతో సంబంధం లేకుండా ఉంది. విదేశాంగ మంత్రి చేసిన ట్వీట్ చూడండి. "భారతదేశానికి వ్యతిరేకంగా దురుద్దేశపూర్వకంగా జరిగే ప్రచారాలు జయప్రదం కాలేవు.
మన దేశాన్ని కాపాడుకునే ఆత్మవిశ్వాసం మనకుంది. దీనిని ఇండియా తిప్పికొడుతుంది." అని ఆయన చేసిన ట్వీట్ ఆయన ఊరికే గొప్పలు పోతూ చెప్పిదానిలో ఏమీ పస లేదని స్పష్టం చేస్తోంది. మన సమిష్టి జాతీ య స్ఫూర్తి ఎంత బలహీనంగా ఉందో, ఎంత అభద్రతతో ప్రభుత్వం ఉన్నదో విదేశాంగ మంత్రి, ఆయన సహచరులు పెట్టిన ట్వీట్లు వెల్లడిస్తున్నాయి. మన పిరికిపంద సెలబ్రిటీల మాదిరిగా కాకుం డా ఆ బార్బడోస్ గాయని స్వేచ్ఛగా, స్వతంత్రమైన వ్యక్తిగా తన భావాలను ఉన్నవాటిని ఉన్నట్టు వెల్లడించింది. దానికి ప్రభుత్వం, పాలక పార్టీ ప్రతిస్పందించిన తీరే దురుద్దేశపూర్వకంగా ఉంది. ఆ ప్రతిస్పందనలో ఆత్మవిశ్వాసం ఎక్కడా కనపడలేదు సరికదా, చిత్తభ్రమ కూడా వ్యక్తం అవుతోంది. తనపై తనకు పూర్తి విశ్వాసం ఉన్న ప్రభుత్వమే అయివుంటే, ఆ గాయని ట్వీట్‌ను పట్టించుకోకుండా వదిలేసి వుండేది.

నేను క్రికెట్ క్రీడాభిమానిని. ఘనతకెక్కిన మన క్రికెట్ ఆటగాళ్ళు ఇలా వ్యక్తిగతంగా, సమిష్టిగా కూడా దిగజారిపోవడం చూస్తే విచారంగా ఉంది. ఆ గుంపులో ఒకే ఒక్కడు, తన వ్యక్తిత్వాన్ని నిలుపుకునేలా స్పందించాడు. అతగాడే బిషన్‌సింగ్ బేడీ. అందరూ కూడబలుక్కున్నట్టు సాగించిన ఈ ప్రచారానికి అతనిదైన శైలిలో, తనను తాను తక్కువ చేసుకుంటూ గట్టిగా ప్రతిస్పందించాడు. "ఆ బార్బడోస్ వ్యక్తి, ఆ వెంటనే మన భారతీయ టీవీ లు నన్ను గాఢ నిద్ర లోంచి తట్టి లేపే దాకా నిజంగా ఢిల్లీ వద్ద ఏం జరుగుతోందో నాకు తెలియనే తెలియదు. ఏరు! ముసిలీ! ఏదో ఒకటి మాట్లాడు! లేకపోతే నిన్నూ దేశద్రోహి కింద జమ కట్టేస్తారు!" అని ట్వీట్ చేశాడు.

నేను గాంధీజీ శిష్యుడిని. ప్రస్తుతం అతిగా వేడెక్కిన దురహంకారమే దేశభక్తిగా చలామణీ అవుతున్న కాలంలో భారతీయులందరిలోకీ అత్యంత దేశభక్తుడు (గాంధీజీ నేడు జీవించివుంటే) ఈ పనికి మాలిన గొప్పల గురించి, బడాయి పోవడం గురించి ఏ విధంగా స్పందించి వుండేవాడా అని ఆలోచించాను. ఇతరులపై దేశద్రోహులన్న ముద్రలు వేయడం ద్వారా తాము సిసలైన దేశ భక్తులనిపించుకోడానికి ప్రయత్నిస్తున్న మోడీయుల భారతదేశం గురించి ఆయన ఏమని వ్యాఖ్యానించి వుండేవాడు? 1938లో గాంధీజీ చేసిన ఒక వ్యాఖ్య నాకు గుర్తుకొచ్చింది. "దూరాలు చెరిగిపోతున్న ప్రస్తుత యుగంలో ఏ దేశమూ నూతిలో కప్పలాగా ఉండిపోకూడదు. కొన్నిసార్లు మన గురించి ఇతరులు ఏమనుకుంటున్నారో తెలుసుకోవడం ద్వారా మనను మనం తాజాగా ఉంచుకోగలుగుతాం."

## ఓటు వేసేందుకు ప్రజలు ఎవ్వరు భయపడొద్దు

వేగేశన నరేంద్ర వర్మ



**బాపట్ల, ప్రజాపాలన :** బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ప్రజలకు స్వేచ్ఛ స్వతంత్రాలను అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రాష్ట్రం లో ఆరాచకపు పాలన జరుగుతుందన్నారు. ప్రతి గ్రామం లో ప్రతి ఒక్క ఓటర్ ను భయపెట్టే పరిస్థితి కి ప్రభుత్వం వచ్చిందన్నారు. ప్రజలు ఎవ్వరు భయపడొద్దు అనీ, ధైర్యంగా మీ వోటు హక్కును అరాచకాలకు వ్యతిరేకం గా వెయ్యాలన్నారు. ప్రజాస్వామ్యం లో ఈ వింతపోకడ ఎప్పుడు కనీ వినీ ఎరుగనిదని అన్నారు. ఈ బెదిరింపులేంటి?? ఈ చిల్లర రాజకీయాలు చేసి మీరు ప్రజలను ఏమి ఉద్ధరిస్తారు అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం లో కూడా ఓటు కోసం బెదిరించే పరిస్థితుల్లో వైసీపీ నాయకులు వున్నారు అన్నారు. వీరందరికీ ప్రజలు ఆ ఓటుహక్కు తోనే చెంపపెట్టు లాంటి బదులిస్తారని అన్నారు. అలాగే విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ ఆలోచనే దారుణం అని అన్నారు. ఎంతో మంది ఆంధ్రుల త్యాగాల ఫలితం మన విశాఖ ఉక్కు కర్మాగారం అనీ,ఎన్నో ఉద్యమాల ప్రతిఫలం ఈ విశాఖ ఉక్కు పరిశ్రమ అనీ అన్నారు. దీనిపై 28 మంది ఎంపీలు ఉండీ కేంద్రాన్ని ప్రశ్నించకపోవడం దారుణం అని అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం, సీఎం జగన్మోహనరెడ్డి ప్రజల సొమ్ముకు ఆశపడి రాష్ట్రాన్ని అమ్మేస్తారని అన్నారు.ఏది ఏమైనా రాష్ట్ర సంపదను కొల్లగొట్టడాన్ని తీవ్రం గా వ్యతిరేఖిస్తూ..విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణ వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, మాజీ ఎంపీపీ మానం విజేత తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## వైఎస్ఆర్ సీపీ బలపరిచిన అభ్యర్థిగా రామావత్ ప్రమీల భాయ్ తేజ నాయక్ నామినేషన్



**కారంపూడి, ప్రజాపాలన :** మాచర్ల నియోజకవర్గం గురజాల డివిజన్ పరిధిలో గల కారంపూడి పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రామావత్ ప్రమీల భాయి తేజ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు ముందుగా అంకాలమ్మ తల్లి దేవాలయం లో కొబ్బరికాయ కొట్టి నామినేషన్ కార్యక్రమాన్ని నాయకులు కార్యకర్తలు వందలాదిగా పాల్గొని ఈ కార్యక్రమానికి విజయవంతం చేశారు వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపించాలి



**చేబ్రోలు, ప్రజాపాలన :** మండల కేంద్రమైన చేబ్రోలులో గుంటూరు అర్బన్ జిల్లా పరిధిలోగల చేబ్రోలు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన అధికారులు, పోలీసుల సమక్షంలో గుంటూరు అర్బన్ ఎస్పీ అమ్మి రెడ్డి మాట్లాడుతూ ఈనెల 9వ తారీఖున జరగబోయే తొలి దశ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పెరిగే విధంగా ఓటర్లు నీళ్ల బాటిల్ గాని, ఇంక్ పెన్ ను గాని, బాల్పెన్ గాని, ఇంకు గాని, మొబైల్ ఫోన్ గాని పోలింగ్ బూతులో కి తీసుకొని వెళ్లకుండా చూడాలని, జనాభా నిష్పత్తిని బట్టి వృద్ధులకు, మహిళలకు వేరు వేరు వరుస లైన్లలో వెళ్లి ఓటు వేసే విధంగా చెయ్యాలని, ఓటర్ల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఉదయం 6:30 నుండి మధ్యాహ్నం 3:30 వరకు పోలింగ్ జరుగుతుందని తర్వాత 4:00 నుండి ఓట్లు లెక్కింపు ఉంటుందని ప్రతి నిమిషం కూడా ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించి మొదటి దశ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిపించాలని ఆయన అన్నారు.

## పోలీసు తనిఖీల్లో భారీగా నగదు స్వాధీనం

**పెనమలూరు,ప్రజాపాలన:** మండలంలోని గంగూరు పోలీసు చెక్ పోస్ట్ తనిఖీల్లో 19,50,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంభందించిన వివరాలు వివరాల ప్రకారం మచిలీపట్నం నుండి డబ్బుతో వస్తున్న కర్నూలు చెందిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు. ఎటువంటి ఆధారాలు,వివరాలు లేకపోవడంతో ఎన్నికల డబ్బుల, హవాలా డబ్బుల అనే కోణంలో పెనమలూరు సిఐ సత్యనారాయణ విచారణ చేస్తున్నారు.

# 11న విగ్రహావిష్కరణకు కళాకారుల సమాఖ్య ఏర్పాట్లు

- ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహ నమూనాను ఫోన్లో చూస్తున్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని
- ఎస్పీ బాలు విగ్రహాన్ని మొదటగా గుడివాడలో నెలకొల్పాలన్న ఆలోచన అభినందనీయం – మంత్రి కొడాలి నాని



**గుడివాడ, ప్రజాపాలన:** పద్మశ్రీ , పద్మభూషణ్, పద్మ విభూషణ్, డాక్టర్ ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం (బాలు) విగ్రహాన్ని మొదటగా గుడివాడ పట్టణంలో నెలకొల్పడం అభినందనీయమని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ( నాని ) అన్నారు. సోమవారం స్థానిక రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని కళాకారుల సమాఖ్య అధ్యక్షుడు బీ రామమోహనరెడ్డి , కోశాధికారి విన్నకోట సత్యనారాయణ ( పద్మ మైక్ బుజ్జి ) , సభ్యులు లంకపల్లి ప్రకాష్ , బీవీ సత్యం , పీ శ్యామ్ తదితరులు కలిశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ పట్టణం రాజబాపయ్యచౌక్ లోని అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు విగ్రహం దగ్గర ఎస్పీ బాలు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు . బొమ్మినంపాడుకు చెందిన ప్రఖ్యాత శిల్పి అప్పారావు ఈ విగ్రహానికి రూపకల్పన చేశారన్నారు . ఈ నెల 11 వ తేదీ ఉదయం 11 గంటలకు జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలంటూ మంత్రి కొడాలి నానిని ఆహ్వానించారు. ఎంతో మంది నూతన గాయనీ గాయకులను కళారంగానికి పరిచయం చేసిన ఎస్పీ బాలు విగ్రహాన్ని సమాఖ్య ఆధ్వర్యంలో నెలకొల్పుతున్నట్టు చెప్పారు . అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ కళాకారులకు పుట్టినిల్లు గుడివాడలో ఎస్పీ బాలు విగ్రహాన్ని తన చేతులమీదుగా ఆవిష్కరించే అదృష్టం రావడం తన పూర్వజన్మ సుకృతమన్నారు . తెలుగు , తమిళ , హిందీ , కన్నడ భాషల్లో దాదాపు 40 వేలకు పైగా పాటలను పాడి ఘంటసాల లేనిలోటు తీర్చిన మహాగాయకుడు ఎస్పీ బాలు అని అన్నారు. ఎస్పీ బాలు గాయకుడిగానే పరిమితం కాకుండా అటువంటి కళాకారుని విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న కళాకారుల సమాఖ్య నేతలను అభినందించారు . గుడివాడ ప్రాంతం నుండి ఎందరో కళాకారులు నాటక , సినీరంగాల్లో రాణి ప్రపంచస్థాయి ఖ్యాతినార్జించారన్నారు . గుడివాడ ప్రాంతం నుండి ఎన్టీఆర్ , ఏఎన్నార్ , కైకాల , ఘంటసాల వంటి ఎందరో కళాకారులు కళామతల్లి ముద్దుబిడ్డలుగా వెలుగొందారన్నారు . అంతటి చరిత్ర కల్గిన కళాకారుల వారసులుగా నేటికీ కళాకారుల సమాఖ్య తరపున అనేక మంది కళాకారులు కళారంగానికి సేవలందిస్తూ వస్తున్నారన్నారు . కళాకారుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు . కళాకా రులు ఎటువంటి సమస్యలను ఎదుర్కొన్నా వాటిని తన దృష్టికి తీసుకురావాలని , వీటిని శాయశ క్తులా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు . కళాకారుల అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం జగన్మోహనరెడ్డికి కళాకారులంతా మద్దతుగా నిలవాలని మంత్రి కొడాలి నాని కోరారు.

## అంతర్ రాష్ట్రీయ ట్రక్ డ్రైవర్ల కు రోడ్డు సిగ్నల్ చార్ట్ పంపిణీ

–ఆర్. కె. దుర్గ పద్మజ రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ.



**గుంటూరు, ప్రజాపాలన :** 32వ జాతీయ రహదారి భద్రతా కార్యక్రమంలో భాగంగా ఈరోజు పేరేచెర్ల వద్ద గల జోసిల్ కంపెనీ కి వచ్చిన అంతర్ రాష్ట్రీయ ట్రక్ డ్రైవర్ల కు రోడ్డు భద్రత పై వివరించి రోడ్డు సిగ్నల్ చార్ట్ పంపిణీ చేశాము అని గుంటూరు జిల్లా రహదారి భద్రతా కమిటీ నాన్ ఆఫీసియో సభ్యులు, ప్రెసిడెంట్ రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ ఆర్. కె. దుర్గ పద్మజ. తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారిపై వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా లైన్ డిసిప్లిన్ పాటించాలి అని, అధిక బరువుతో వాహనాలు నడుపరాదు, మద్యం సేవించి వాహనాలు నడుపరాదు అని అనేక రహదారి భద్రతా సూచనలు తెలిపి ముఖ్యంగా రోడ్డు ప్రమాదం లో గాయపడిన వారికి సహాయం అందించాలి అని పేర్కొన్నారు. సడక్ సురక్షా జీవన్ రక్షా అనే నినాదంతో ఈ ముప్పయి రెండవ జాతీయ రహదారి భద్రతా కార్యక్రమాలుకొనసాగుతున్నయి అని అంతర్ రాష్ట్రీయ వాహనాలు తప్పనిసరిగా ఫాస్టెగ్ వాడాలి అని ఫాస్టెగ్ గురించి కూడా అవగాహన కలిపించడము జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో యన్. జి. ఓ సభ్యులు బాషా, కోటేశ్వరరావు, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన డెంగీ మలేరియా ల్యాబ్ని ప్రారంభించిన కోన రఘుపతి



**బాపట్ల, ప్రజాపాలన :** స్థానిక ఏరియా వైద్యశాలలో ఏర్పాటు చేసిన అదునాతన డెంగీ మలేరియా ల్యాబ్ ని ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కోన రఘుపతి .అయన మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని చోట్లా, అంటువ్యాధులు, విషజ్వరాలు, ఉన్నాయి. అది మాములు జ్వరమా విషజ్వరామ తెలుసుకోలేని పరిస్థితి లో ఉన్నాము, ప్రభుత్వం పేదల కొరకు ఇటువంటి ఈ అదునాతన డెంగీ మలేరియా ల్యాబ్ ఏర్పాటు చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియపరుస్తున్నాను. ఈ కార్యక్రమం లో జిల్లా మలేరియా అధికారి శ్రీమతి జ్ఞానశ్రీ, సూపరింటెండెంట్ రసూల్,హెడ్ నర్స్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు. స్థానిక బాపట్ల ఏరియా వైద్యశాలలో ఏర్పాటు చేసిన అదునాతన డెంగీ మరియు మలేరియా ల్యాబ్ ను పరిశీలించటానికి వచ్చి వైద్యులు తో చర్చిస్తున్న జిల్లా మలేరియా అధికారి జ్ఞానశ్రీ.

## అప్పీలు అనంతరం నామినేషన్లను పరిశీలన పూర్తి

**గుడివాడ, ప్రజాపాలన :** గుడివాడ డివిజన్లో రెండవ విడతలో నిర్వహిస్తున్న గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాగంగా పరిశీలన అనంతరం తిరస్కరించిన సర్పంచ్ స్థానాల్లోని అభ్యర్థులు 9 మంది, వార్డు మెంబర్లు స్థానాల్లోని 33 మంది అభ్యర్థులు ఫిబ్రవరి 6 వ తేదీన అభ్యంతరాలపై అప్పీల్ చేసుకున్న నామినేషన్లను పరిశీలించడం జరిగిందని ఆర్డీవో జి. శ్రీనుకుమార్ అన్నారు. సర్పంచ్ స్థానాల్లోని అభ్యర్థులు అప్పీల్ నామినేషన్లను పరిశీలించిన అనంతరం గుడివాడ, కలిదిండి, పెదపారుపూడి మండలాల్లోని 9 నామినేషన్లు పూర్తి స్థాయిలో అన్ని పత్రాలు లేనందున తిరస్కరించడం జరిగింది. అలాగే వార్డు స్థానాల్లోని అభ్యర్థులు అప్పీల్ నామినేషన్ పత్రాలను పరిశీలించిన తదుపరి ముదినేపల్లి, మండవల్లి, నందివాడ మండలాల్లో ఒక్కొక్క నామినేషన్ పెదపారుపూడి మండలంలో 2 నామినేషన్లను మొత్తం 5 నామినేషన్లు ఆమోదించడం జరిగింది. మిగిలిన 28 నామినేషన్లు పూర్తి స్థాయిలో అన్ని పత్రాలు లేనందున తిరస్కరించడం జరిగిందని ఆర్డీవో తెలిపారు.

## నరసరావుపేట నియోజకవర్గంలో ఏకగ్రీవాల వెల్లువ

- ఎడ్వర్డ్ పేట గ్రామ పంచాయితీ ఎన్నిక ఏకగ్రీవం
- ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ అభ్యర్థి, గ్రామ నాయకులు

**నరసరావుపేట. ప్రజాపాలన :** నరసరావుపేట నియోజకవర్గం, రొంపిచెర్ల మండలం, ఎడ్వర్డ్పేట్ గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వైస్సార్సీపీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జిడ్డు ఎర్రయ్య ని గ్రామస్తులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్సార్సీపీ ప్రభుత్వ పథకాలు, వారి సుపరిపాలన కు పట్టం కట్టాలని ప్రజలంతా దృఢ నిశ్చయంతో ఉన్న నేపధ్యంలో స్థానిక ఎన్నికల్లో వైస్సార్సీపీ బలపరిచిన అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటే గ్రామానికి ప్రోత్సాహకం తో పాటుగా , అన్ని రకాలుగా అభివృద్ధికి దోహదపడతారని ఏకాభిప్రాయం తో నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా



సర్పంచ్ గా ఎన్నికైన జిడ్డు ఎర్రయ్య ,మరియు గ్రామ వైస్సార్సీపీ నాయకులు స్థానిక శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ని కలిసి వారికి పుష్ప గుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

# అంబేడ్కర్ విగ్రహం చేతిని ధ్వంసం చేసిన నిందితులను అరెస్ట్ చేయాలి





**నరసరావుపేట. ప్రజాపాలన :** గుంటూరు జిల్లా మాచర్ల నియోజకవర్గం ముటుకురు గ్రామం లో భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహ చేతిని ధ్వంసం చేయుటాన్ని హేయమైన చర్యగా గుంటూరు జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బోరుగడ్డ అంబేద్కర్ అభివర్ణించారు . ఈ ఘటనకు సంబంధించి నరసరావుపేట డివిజన్ సబ్ కలెక్టర్ ఆఫీస్ నందు కలెక్టర్ లేనందువలన ఏవోకి దోషులను కఠినంగా శిక్షించాలని మెమోరాండం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా అంబేద్కర్ మాట్లాడుతూ ఈ దేశానికి ఒక దశ దిశా చూపించి తన దేశం కోసం తన అమూల్యమైన సమయాన్ని వెచ్చించి కుల మత వర్గ లింగ బేధాలు లేకుండా తన రాజ్యాగం ద్వారా అందరికి సముచిత స్థానం కల్పించి మహిళలకు సైతం నాయకులుగా అవకాశం అందరూ సమానమే అని తన రాజ్యాంగంలో పొందుపరిచిన బాబాసాహెబ్ ని బడుగు బలహీన వర్గాలకు అంటగట్టి వారి విగ్రహాలను ధ్వంసం చేయటం దుర్మార్గమైన పిరికిపంద చర్యగా అభివర్ణించారు. తరచు ఆంధ్రప్రదేశ్ లో విగ్రహాలమీద దాడులు ధ్వంసం జరుతూనే వున్నాయి ఇటువంటి దాడులు జరగకుండా ఈ ప్రభుత్వం శాశ్వత పరిష్కార దిశ చర్యగా ప్రతి అంబేద్కర్ విగ్రహం దగ్గర సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయాలని ,ముటుకూరు లో ధ్వంసం చేసినవారిని అధికారు గుర్తించి కఠినంగా శిక్షించాలని, ఈ విషయంలో కాలయాపన చేసినట్లయితే అంబేద్కర్ వారసులు అందరిని కలుపుకొని న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కోపేల రమేష్ జిల్లా అధికార ప్రతినిధి ,జీ. కిరణ్ కుమార్ న్యాయవాది , ఉస్తెల బుల్లెబ్బాయి నరసరావుపేట డివిజన్ అధ్యక్షులు మాలమహానాడు, చవా రాణి మండల మహిళా అధ్యక్షులు, అంకం కరుణాకర్, గంటేనపాటి గాబ్రియేల్ వైసీపీ నాయకులు ,దవులూరి చిన అంజయ్య, రొంపిచర్ల మండల అధ్యక్షులు వేముల పుష్పరాజు, వాసుపల్లి మణిక్యరావు, టి. సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మూడు దశల్లో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ




**విశాఖపట్టణం, ఫిబ్రవరి 8, (ప్రజా పాలన) :** విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరణకు బడ్జెట్‌లో ప్రతిపాదనలు చేసిన కేంద్రం.. ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. ఈ ప్రక్రియను మూడు దశల్లో ఏడాదిన్నరలోపే పూర్తిచేసే అవకాశం కనిపిస్తోంది. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా ఈ ఏడాది రూ. 1.75 లక్షల కోట్ల ఆదాయాన్ని సమకూర్చోవాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో విశాఖ ఉక్కు పరిశ్రమ వ్యవహారాన్ని వేగంగా కదిపే అవకాశం ఉన్నట్లు అధికారవర్గాల ద్వారా తెలుస్తోంది. ప్రైవేటీకరణ ప్రారంభానికి తొలుత లావాదేవీల, న్యాయ సలహాదారులను కేంద్రం నియమిస్తుంది. తర్వాత కొనుగోలుకు ఆసక్తి గలవారిని ఆహ్వానిస్తూ 'ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్'కు నోటిఫికేషన్ జారీచేస్తారు. అర్హతలను ముందే నిర్దేశించి.. అనుభవం, నెట్‌వర్క్, ఉత్పత్తి సామర్థ్యం, దేశీయ భాగస్వామ్యం వంటి షరతులను విధిస్తారు. ఇందులో అర్హత సాధించిన వారికి 'రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్' బిడ్డింగ్‌కు అనుమతిస్తారు. అనంతరం స్టీల్ ప్లాంట్‌ను ఆర్థిక బిడ్ దాఖలుకు వీలు కల్పిస్తారు. ఎక్కువ మొత్తం కోట్ చేసినవారికి కర్మాగారాన్ని అప్పగిస్తారు. బిడ్డింగ్ మొత్తాన్ని ఒకేసారి ప్రభుత్వానికి చెల్లించాలి. అయితే, సంస్థ విలువలో అప్పులు పోను మిగతా మొత్తాన్ని ఒకేసారి చెల్లించి, అప్పులను వాటి కాలపరిమితి ప్రకారం చెల్లించడానికి వీలుంటుంది. కానీ, ప్రభుత్వం ఇప్పటి వరకూ స్టీల్ ప్లాంట్ విలువను లెక్కించలేదని సమాచారం. ముందే దీని విలువను ప్రకటిస్తే బిడ్డర్లు అంతకంటే కొంత ఎక్కువకు బిడ్లు దాఖలు చేస్తారని భావిస్తోన్న కేంద్రం.. అందుకే దాని జోలికి పోలేదని అంటున్నారు. స్టీల్ ప్లాంట్ షేర్‌మార్కెట్‌లో లిస్టింగ్ చేసి 10 శాతం వాటాలను ఐపీఓ ద్వారా విక్రయించాలని తొలుత ప్రభుత్వం భావించిందని, కానీ తర్వాత సంస్థ నష్టాల్లో ఉండటంతో ప్రభుత్వం ఆ ప్రయత్నాన్ని విరమించుకుందని అంటున్నారు. నష్టాల్లో ఉన్న సంస్థల షేర్లను కొనుగోలు చేయడానికి ఎవరూ ముందుకు రారన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రైవేటీకరణ వైపు మొగ్గుచూపినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ రంగంలో ఎఫ్‌డీఐలకున్న అనుమతులకు లోబడి విదేశీ సంస్థలకూ అవకాశం ఇస్తారని చెప్పారు. ప్రస్తుతం కర్మాగారానికి ఉన్న మొత్తం భూమిని ఇవ్వరని.. ప్రస్తుత ఉత్పత్తికి, భవిష్యత్తు విస్తరణకు ఎంత కావాలో అంతవరకే ఇస్తారని పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణకు ప్రభుత్వం ఉత్సాహం చూపుతున్నా, స్పందన అంతంత మాత్రంగానే ఉందని అధికారులు అంటున్నారు. గత ఏడాది ప్రైవేటీకరణ ద్వారా రూ. 2.10 లక్షల కోట్లు సమీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంటే, కేవలం రూ. 30 వేల కోట్లే వచ్చాయి. గతేడాది అమ్మకానికి పెట్టిన సంస్థల లాభాలు సరిగా లేకపోవడంవల్లే కొనుగోలుదార్ల నుంచి పెద్దగా స్పందన రాలేదన్నారు. కానీ, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు మంచి డిమాండు ఉండొచ్చని అంచనావేస్తున్నారు. సముద్రతీరంలో ఉండటం, పక్కనున్న ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లలో ఇనుప ఖనిజం అందుబాటులో ఉండటంతో దీనిపై కొనుగోలుదారులు ఆసక్తి చూపొచ్చని భావిస్తున్నారు.

# చిన్నమ్మ వైపే.. అమ్మ ఫ్యాన్స్



**చెన్నై, ఫిబ్రవరి 8, (ప్రజాపాలన) :** శశికళ నాలుగేళ్ల జైలు జీవితం ముగిసింది. ఆమె విడుదలయ్యారు. నాలుగేళ్ల పాటు రాజకీయాలకు శశికళ పూర్తిగా దూరంగా ఉండాల్సి వచ్చింది. జయలలిత సన్నిహితురాలిగా తానే వారసురాలినని ప్రకటించుకునే లోపే ఆమె బెంగళూరు జైలుకు వెళ్లారు. కేసులు లేకుంటే ఆమె ముఖ్యమంత్రి పీఠంపై కూర్చునే వారు. అక్రమాస్తుల కేసు శశికళకు సీఎం కుర్చీ దూరం చేయడంతో పాటు జైలు పాలు చేసింది. అయితే ఆమెకు పెద్దయెత్తున తమిళనాడులో సానుభూతి లభిస్తుందంటున్నారు. జయలలిత జీవించి ఉండగా అంతా తానే అయి శశికళ నిర్వహించేవారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో జోక్యం లేకపోయినా పార్టీ కార్యక్రమాల్లో శశికళ పాత్ర అప్పట్లో ఉండేది. జయలలిత చివరి రోజుల్లో ప్రభుత్వ నిర్ణయాలు కూడా ఆమె నుంచే వెలువడ్డాయంటారు. తన కుటుంబాన్ని పక్కన పెట్టి జయలలిత సేవలోనే గడిపిన శశికళకు జైలు శిక్ష పడటంపై రాష్ట్ర వ్యాప్తంగా సానుభూతి వస్తుందంటున్నారు. దీంతో పాటు శశికళ వచ్చిన వెంటనే అన్నాడీఎంకే నుంచి కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు సయితం ఆమెవైపు వెళతారన్న వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే కొందరు శశికళకు టచ్ లోకి వెళ్లారని చెబుతున్నారు. శశికళ అన్నాడీఎంకేకు నేతృత్వం వహిస్తేనే పార్టీ మరోసారి విజయం సాధిస్తామని అన్నాడీఎంకే నేతలు చెబుతున్నారు. కొందరు నేతలు బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తున్నారు. మాజీ మంత్రి గోకుల ఇందిర, మంత్రి రాజేంద్ర బాలాజీ సయితం శశికళ రాకను స్వాగతిస్తూ వ్యాఖ్యానాలు చేయడం విశేషం. శశికళను తిరిగి పార్టీలో చేర్చుకోకుంటే తాము వెళ్లిపోతామని కొందరు అన్నాడీఎంకే నాయకత్వానికి హెచ్చరికలు కూడా జారీ చేసినట్లు తెలుస్తోంది. కానీ శశికళను పార్టీలోకి తిరిగి తీసుకునేది లేదని పళనిస్వామి, పన్నీర్ సెల్వంలు చెబుతున్నారు. దీంతో సానుభూతి పవనాలు శశికళవైపు ఎక్కువగా వీస్తాయని భావించిన అన్నాడీఎంకే నేతలు ఆమె వైపు వెళ్లేందుకు మొగ్గు చూపుతున్నారు. శశికళ చెన్నైలోకి అడుగుపెట్టిన తర్వాత అనేక పరిణామాలు చోటు చేసుకునే అవకాశముంది.

# అచ్చెన్న కోట బద్దలవుతోందా?



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 8, (ప్రజా పాలన) :** సిక్కోలు రాజకీయాల్లో కింజారపు కుటుంబానికి ఓ ప్రత్యేక స్థానముంది. టెక్కలి నియోజకవర్గం, అందులోనూ స్వగ్రామమైన నిమ్మాడ కింజారపు కుటుంబానికి కంచుకోటలాంటిది. నిమ్మాడ పంచాయతీ ఏర్పడిన నాటి నుంచి నాలుగు దశాబ్దాలుగా ఆ కుటుంబం ఏం చెబితే అదే నడుస్తోంది. అక్కడ దశాబ్దాలుగా ఆ కుటుంబానిదే పెత్తనం. ఏ ఎన్నిక జరిగినా వారి కనుసన్నల్లో నడవాల్సిందేనట. 40 ఏళ్లుగా ఏకగ్రీవంగా పాలన సాగిస్తున్న ఆ కుటుంబానికి మొదటిసారి గట్టి సవాల్ ఎదురైంది. అచ్చన్నకు కంచుకోటలో సీన్ రివర్సవుతుందా అన్న చర్చ సిక్కోలు రాజకీయాల్లో ఊపందుకుంది. సర్పంచ్ ఎన్నికల నుంచి, ఎంపీటీసీ, జడ్పీటీసీ వరకూ ఆఖరికి సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ నిమ్మాడలో కింజారపు కుటుంబం మాటే శాసనం అనేలా కనిపిస్తుంది. ముఖ్యంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇప్పటి వరకూ నిమ్మాడ నుంచి ఒక్కరు కూడా వీరికి వ్యతిరేకంగా నామినేషన్ వేసిన పరిస్థితి లేదు. అయితే ఇప్పుడు నిమ్మాడలో సీన్ మారింది. ఎప్పట్నుంచో అవకాశం కోసం ఎదురుచూస్తున్న వైసీపీ వర్గాలు నిమ్మాడ లో పోటీ చేయాల్సిందే అని డిసైడ్ అయ్యాయి. ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా ఉన్న అచ్చెన్నాయుడిని దెబ్బకొట్టడంతో పాటు కింజారపు కోటలో పాగా వేయాలని వైసీపీ పావులు కదుపుతోంది. ఇందులో భాగంగానే నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతూ వస్తున్న కింజారపు కుటుంబం ఆధిపత్యానికి బ్రేక్ వేసేందుకు అచ్చన్నాయుడు బంధువునే రంగంలోకి దించారు . నిమ్మాడలో వైసీపీ తరపున అచ్చెన్నాయుడికి కొడుకు వరుసైన కింజారపు అప్పన్నను తెరపైకి తీసుకొచ్చింది. అటు టీడిపి నుంచి అచ్చెన్నాయుడు సోదరుడు హరిప్రసాద్ కుమారుడు సురేష్ నామినేషన్ దాఖలు చేశారు. అచ్చెన్నాయుడు ఏపీ టీడీపీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండటంతో ఈ పంచాయతీ ఎన్నికను ఆయన ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారట. ఎలాగైనా తన స్వగ్రామం నిమ్మాడ టీడీపీకి ఏకగ్రీవం అయ్యేలా పోటీనుంచి తప్పుకోవాలని అచ్చెన్నాయుడు సైతం స్వయంగా అప్పన్నతో ఫోన్ లో మాట్లాడారు. అదే సమయంలో నామినేషన్ వేసే ఆలోచనను విరమించుకోవాలంటూ కుటుంబ సభ్యులు సైతం అప్పన్న పై ఒత్తిడి రావడంతో అప్పన్న టెక్కలి వైసీపీ ఇంచార్జి దువ్వాడ శ్రీనివాస్ ను ఆశ్రయించాడు . ఇదే సమయంలో అచ్చెన్నాయుడికి తనకు మధ్య జరిగిన ఫోన్ సంభాషణ లీకై వైరల్ కావడంతో తీవ్ర దుమారం రేగింది . అప్పన్నతో నామినేషన్ వేయించేందుకు స్వయంగా టెక్కలి వైసీపీ ఇంఛార్జి దువ్వాడ శ్రీనివాస్ నిమ్మాడ నామినేషన్ కేంద్రానికి రావడంతో ఒక్కసారిగా వివాదం ముదిరింది. అప్పన్నతో పాటు దువ్వాడ, ఇతర వైసీపీ శ్రేణులు ఎలా వస్తారంటూ అచ్చెన్నాయుడి సోదరుడు హరిప్రసాద్, అతని వర్గీయులు గొడవకు దిగారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అప్పన్నను మాత్రమే పటిష్టమైన పోలీసు భద్రతా వలయం మధ్య తీసుకెళ్లి దగ్గరుండి పోలీసులు నామినేషన్ దాఖలు చేయించారు. దీంతో ఎట్టకేలకు పోలీసుల సాయంతో నామినేషన్ దాఖలు చేసిన అప్పన్న కింజారపు కోటలో తొలిసారి వ్యతిరేకంగా నామినేషన్ వేసిన వ్యక్తిగా నిలిచాడు. అప్పన్నను నామినేషన్ వేయకుండా అడ్డుకోవడంతో పాటు, దాడిచేశారనే ఫిర్యాదుతో అచ్చన్నాయుడిని అరెస్ట్ చేయడం, కోర్టుకు తరలించడం చకచకా జరిగిపోయాయట. ఐతే తాజాపరిణామాల తర్వాత నిమ్మాడలో ఏం జరగ బోతోందనే విషయం పై మాత్రం జిల్లావ్యాప్తంగా అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారట. సుమారు మూడు వేల ఓటర్లున్న నిమ్మాడలో జనం ఎవరికి పట్టం కడతారోననే ఉత్కంఠ ఏర్పడింది.

# మదనపల్లెలో భారీ అగ్నిప్రమాదం

**చిత్తూరు ఫిబ్రవరి 8, (ప్రజాపాలన) :** చిత్తూరు జిల్లా మదనపల్లె లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. మదనపల్లె స్థానిక అప్పారావు వీధిలో వున్న ప్రదీప్ ట్రేడర్స్ లో ఘటన జరిగింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదం జరిగిఉండచ్చని ప్రాథమిక నిర్ధారణలో తేలింది. ఘటనలో భారీగా ఆస్తి నష్టం సంభవించింది. నిత్యావసర సరుకులు భారీగా తగలబడ్డాయి. ప్రమాదం జరిగిన భవనంలో ఆయిల్ సంపులు ఉండటంతో అధికారులు, స్థానికులు తీవ్ర అందోళనలో పడ్డారు. ఒక కోటి రూపాయలు ఆస్తి నష్టం పైగా ఉండవచ్చని సమాచారం. రెండు ఫైర్ ఇంజన్లతో ఫైర్ సిబ్బంది మంటలను అతికష్టంతో అదుపులోకి తెచ్చారు.

# నిరసనలకు సిద్ధమవుతున్న విశాఖ ఉక్కు కార్మికులు

**విశాఖపట్నం ఫిబ్రవరి 8, (ప్రజాపాలన) :** వైజాగ్ స్టీల్ ప్లాంట్ నుంచి కేంద్రం పెట్టు బడుల ఉపసంహరణ నిర్ణయాన్ని ప్రకటించినప్పటి నుంచి స్టీల్ ప్లాంట్ లో ని ఉద్యోగసంఘాల లో తీవ్ర ఆందోళన ప్రారంభమైంది. పెద్ద ఎత్తున నిరసనలకు శ్రీకారం చుట్టారు. అన్ని సంఘాలు కలిసి ఐక్య కార్యాచరణ ను ప్రకటించాలని కూడా ప్రణాళికలకు సిద్ధమవుతున్నారు. ఇలాంటి సందర్భంలో వారికి రాజకీయ మద్దతు అవసరమైంది. అదే సమయంలో విశాఖ కు చెందిన మాజీ మంత్రి, వైజాగ్ నార్త్ శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు తన శాసనసభ్యత్వానికి రాజీనామా చేయడంతో ఉద్యమానికి మరింత ఊతమిస్తుందని కార్మిక సంఘాల నేతలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు గంటా శ్రీనివాసరావు కలిశారు. గంటా రాజీనామా ను అన్ని సంఘాల నేతలు ఆహ్వానిస్తూ ఆయన తీసుకున్న సాహసోపేత నిర్ణయాన్ని ప్రశంసించారు. ఉద్యమం పురుడు పోసుకునే సమయంలో గంటా లాంటి బలమైన నేత మాకు మద్దతుగా రాజీనామా చేయడంతో ఉద్యోగుల్లో నైతిక స్థైర్యం పెరిగిందని, కచ్చితంగా కేంద్రం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేంత వరకు పోరాడగలమన్న నమ్మకం కలిగిందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

# టీడీపీ కార్యకర్తపై దాడి

**విజయనగరం ఫిబ్రవరి 8, (ప్రజాపాలన) :** గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ టీడీపీ కార్యకర్తలు పై వైసీపీ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. గజపతినగరం మండలం మదుపాడ గ్రామానికి చెందిన ఎన్. సాంబయ్య అనే టీడీపీ కార్యకర్తకు చెందిన ఆటో పై మదుపాడ వైసీపీ కార్యకర్తలు దాడికి పాల్పడి ధ్వంసం చేసారు. ఇంతకుముందు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వైసీపీకి సహకరించాలని సాంబయ్య ను వైసీపీ కార్యకర్తలు కోరినట్లు సమాచారం.

వైసీపీ కి ఎట్టి పరిస్థితుల్లోనూ సహకరించేది లేదని చచ్చే వరకు టీడీపీలోనే ఉంటానని టీడీపీ కార్యకర్త సాంబయ్య చెప్పాడు. దాంతో సాంబయ్య పై కోపంతో ఆదివారం రాత్రి తన ఆటోను వైసీపీ కార్యకర్తలు ధ్వంసం చేసినట్లు సాంబయ్య పోలీసులకు ఫిర్యాదు చేసాడు. బాధితుడు సాంబయ్య ను గజపతినగరం మాజీ టీడీపీ ఎమ్మెల్యే కొండపల్లి అప్పలనాయుడు సోమవారం ఉదయం పరామర్శించారు.

# మచిలీపట్నంలో టీడీపీ వినూత్న ధర్నా

**మచిలీపట్నం ఫిబ్రవరి 8 (ప్రజాపాలన) :** పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలపై మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన నిర్వహించింది. కోనేరు సెంటర్ లో ద్విచక్ర వాహనాన్ని కోనేరు సెంటర్ చుట్టూ మోసి మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర నిరసన తెలిపారు. తొలుత టీడీపీ చేపట్టిన నిరసనపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేసారు. దాంతో పోలీసుల తీరుపై కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.

రవీంద్ర మాట్లాడుతూ అధికారం కోసం ముఖ్యమంత్రి కళ్ళబొ మాటలతో ప్రజలను మోసం చేశారు. కుడి చేతితో అమ్మఒడి డబ్బులు ఇచ్చి ఎడమ చేతితో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ న్నారని అన్నారు. పెరిగిన ధరలతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతుంది. టీడీపీ హయాంలో ఇలాగే ధరలు పెరిగితే ఆ భారం ప్రజలపై పడకుండా చంద్రబాబు చూశారు. ధరల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల రక్తం తాగుతున్నాయి. జగన్ ముఖ్యమంత్రి అయిన దగ్గర నుంచి ప్రజలను ధరల పేరుతో బాదుతున్నారు. పెంచిన ధరలను తగ్గించి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు.

# కండువా మార్చినా.. మారని ఫేట్

**ఒంగోలు, ఫిబ్రవరి 8, (ప్రజా పాలన) :** పార్టీలు మారడం తేలిక.. ఈ కండువా తీసేసి .. కొత్త కండువా మార్చు కోవడం చాలా సులభం. కానీ, ఆ తర్వాత ఎదురయ్యే పరిణామాలను తట్టుకుని నిలబడడం, మారిన పార్టీలో గుర్తింపు సాధించడం అంత తేలికకాదు. బహుశ ఈ విషయం పార్టీ మారిన తర్వాత కానీ.. నాయకులకు తెలియడం లేదు. ఇప్పుడు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు మాజీ మంత్రి, ప్రకాశం జిల్లాకు చెందిన దర్శి మాజీ ఎమ్మెల్యే శిద్దా రాఘవరావు. వైశ్య సామాజిక వర్గానికి చెందిన శిద్దా.. టీడీపీలో ఓ వెలుగు వెలిగారు. ఆయన అల్లుడుకి కాంట్రాక్టులు కూడా ఇప్పించుకున్నారు. తనకు కూడా గ్రానైట్ గనుల లైసెన్సులు తెచ్చుకుని.. జోరుగా వ్యాపారాలు చేశారన్న విమర్శలు అప్పట్లో ఆయనపై వచ్చినా ఓవరాల్‌గా ఆయనకు మంచి మార్కులే పడ్డాయి. వివాద రహిత రాజకీయాలు చేస్తారన్న పేరే శిద్దా రాఘవరావుకు ఉంది. అంతేకాదు.. అనేక మంది మంత్రులకు మధ్యలోనే చంద్రబాబు ఉద్వాసన పలికినా శిద్దా రాఘవరావుకు మాత్రం ఐదేళ్లు మంత్రి పదవి లభించింది. శాఖలు మార్చినా.. మంత్రిగా ఆయనకు చంద్రబాబు చక్కని అవకాశం కల్పించారు. గత ఎన్నికల్లో తిరిగి దర్శి నుంచి పోటీ చేయాలని అనుకున్నా.. అనూహ్య పరిణామాల నేపథ్యంలో ఒంగోలు నుంచి ఎంపీగా బరిలోకి దిగాల్సి వచ్చింది. ఈ మార్పు శిద్దా రాఘవరావుకు ఇష్టంలేకపోయినా బాబు ఒత్తిళ్లతో తలొగ్గి ఎంపీగా బరిలోకి దిగారు. అయితే.. వైసీపీ సునామీతో ఆయన ఓడిపోయారు. ఇక, ఆ తర్వాత వైసీపీ సర్కారు రావడం.. ఆయన వ్యాపారాలపై అధికారులు దాడులు చేయడంతో.. పార్టీ మారిపోయి.. వైసీపీ కండువా కప్పేసుకున్నారు. శిద్దా రాఘవరావు ఒక్కరే వెళ్లారా? అంటే .. కాదు.. తన కుమారుడు, తన తమ్ముళ్ల కుమారులను కూడా తీసుకుని ఫ్యాన్ కిందకు చేరిపోయారు. దాదాపు పార్టీ మారి ఆరు మాసాలపైనే అయింది. అయితే.. ఇటు తన నియోజకవర్గంలోను, అటు జిల్లాలోనూ ఒకప్పుడు శిద్దా రాఘవరావు పేరు బాగా వినిపించేది. ఆయన రెండు దశాబ్దాల రాజకీయాల్లో గత ఐదేళు ఓ వెలుగు వెలిగారు. ఆయన మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేశారు. అయితే.. ఇప్పుడు ఏకంగా నియోజకవర్గం ఇదీ! అని చెప్పుకొనే పరిస్థితి కూడా లేకుండా పోయింది. ఆయన గతంలో ప్రాతినిథ్యం వహించిన దర్శిలో మద్దిశెట్టి వేణు ఉన్నారు. పోనీ.. ఈయనను తప్పించినా.. శివప్రసాద్ పోటీకి రెడీగాఉన్నారు. పోనీ.. ఒంగోలు నుంచి ఎంపీగా పోటీ చేద్దాం.. అక్కపట్టు సాధిద్దాం.. అనుకున్నా.. అక్కడ కూడా వైసీపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి బలంగా ఉన్నారు. ఇక జిల్లా కేంద్రంలో బాలినేనిని కాదని చిన్న పని కూడా జరగదు. దీంతో ఒకప్పుడు జిల్లాలో కింగ్‌గా ఉన్న శిద్దా రాఘవరావు ఇప్పుడు ఓ గ్రామంలో కూడా మాట నెగ్గించుకునే పరిస్థితి లేదు. మరోవైపు ఏదైనా నామినేటెడ్ పదవైనా ఇస్తే ఒకింత గౌరవంగా కాలం గడుపుదామంటే.. అది కూడా దక్కడం లేదు. ఈ పరిణామాలతో అల్లాడిపోతున్న శిద్దా రాఘవరావు కుటుంబం.. టీడీపీలోనే ఉండి ఉంటే.. పార్టీ తరఫున ఏదైనా పదవి దక్కి ఉండేదని అంటున్నారు. కనీసం వచ్చే ఎన్నికల నాటికి శిద్దా వారసుడు సుధీర్‌కు అయినా ఓ గ్రౌండ్ ( నియోజకవర్గం) దొరికే పరిస్థితి లేదు. మొత్తానికి కండువా మార్చేయగానే పండగ కాదనే విషయం ఇప్పుడు అర్థమవుతోందని అంటున్నారు శిద్దా రాఘవరావు అనుచరులు.

# తొలి విడత పంచాయతీ పోరుకు ముగిసిన ప్రచారం

## మంగళవారం నాడు 2731 పంచాయతీలలో పోలింగ్

**నెల్లూరు ఫిబ్రవరి 8, (ప్రజాపాలన) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలింగ్ జరగకుండానే పంచాయతీ ఎన్నికల కాక పుట్టిస్తున్నాయి. మొదటి నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఎన్నికల నిర్వహణపై పోరు వాడీ–వేడీగా సాగుతున్న సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఫిబ్రవరి 9న తొలిదశ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం తో ఎన్నికలకు ప్రచారం ముగిసింది. సర్పంచ్ అభ్యర్థులతో పాటు, వార్డు సభ్యులు కూడా ఉదయం నుంచి సాయంత్రం వరకూ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తమకు ఓటు వేయాలని కోరుతూ వీధివీధికీ, ఇంటింటికీ తిరుగుతూ చిత్ర విచిత్రంగా ప్రదర్శనలు చేశారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. తొలిదశలో 3,249 పంచాయతీల పరిధిలో 32,502 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల అయ్యింది. ఇందులో 518 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. మంగళవారం 2,731 పంచాయతీలకు పోలింగ్ జరగనుంది. ఈనెల 9న ఉదయం 6.30గంటల నుంచి మధ్యాహ్నం 3.30 వరకూ పోలింగ్ నిర్వహించనున్నారు. ఆ తర్వాత అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టి సర్పంచ్ ను ప్రకటిస్తారు. మరోవైపు, మంగళవారం జరగనున్న ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేసి, పోలింగ్ కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఫిబ్రవరి 13న రెండో దశ, ఫిబ్రవరి 17న మూడో దశ, ఫిబ్రవరి 21న నాలుగో దశ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి.

# టీడీపీపై సోషల్ మీడియాలో ట్రోల్స్

**గుంటూరు, ఫిబ్రవరి 8, (ప్రజాపాలన) :** తాజా పరిణామాల్లో భాగంగా మరోసారి.. చంద్రబాబు కార్నర్‌గా సోషల్ మీడియాలో కామెంట్లు హల్‌చల్ చేస్తున్నాయి. తెలంగాణ సీఎం కేసీఆర్‌కు చంద్రబాబు భయపడుతున్నారా? అనే వాదన బలంగా వినిపిస్తోంది. ఎందుకంటే. తాజాగా వైసీపీ కీలక నేత, మంత్రి కొడాలి నాని.. చంద్రబాబుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సరే! సహజ ధోరణిలో నాని ఎప్పుడూ.. బాబుపై విమర్శలు చేస్తారు కనుక .. వాటికి పెద్దగా ఎవరూ ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అయితే.. నాని చేసిన వ్యాఖ్యల్లో ఒకటి మాత్రం పార్టీపై తీవ్ర ప్రభావం చూపించిందని అంటున్నారు పరిశీలకులు. మాజీ మంత్రి అఖిల ప్రియ.. హఫీజ్ పేట భూముల వివాదంలో జరిగిన కిడ్నాప్ కేసులో ఇరుక్కుని జైల్లో ఉన్నారు. కర్నూలులో గట్టి వాయిస్ వినిపిస్తున్న టీడీపీ నాయకురాలిగా.. మాజీమంత్రిగా కూడా అఖిల ప్రియ గుర్తింపు పొందారు. పార్టీలోనూ దూకుడుగా ఉన్నారు. అలాంటి ఆమెను అరెస్టు చేస్తే.. చంద్రబాబుకానీ, ఆయన తనయుడు, మాజీ మంత్రి లోకేష్ కానీ.. ఎక్కడా నోరు విప్పలేదనేది మంత్రి నాని ఆరోపణ. దీనిలో నిజం కూడా ఉంది. అఖిలను అరెస్టు చేసి.. పది రోజులు అయినప్పటికీ.. ఇప్పటి వరకు చంద్రబాబు స్పందించలేదు. కనీసం ఎందుకు అరెస్టు చేయాల్సి వచ్చిందో పార్టీ తరఫున కూడా ప్రకటన జారీచేయలేదు. పార్టీ ఏవిధంగా అండగా ఉంటుందో .. లేదా ఉండదో.. కూడా ఆయన చెప్పలేదు. ఈ పరిణామాలు.. నిజానికి ఒక్క అఖిల ప్రియకే పరిమితం కాలేదు. చంద్రబాబు వైఖరిని చూస్తే.. పార్టీలోని ఇతర నేతలు కూడా భయపడుతున్నారు. హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర జైలుకు వెళ్లినప్పుడు చంద్రబాబు ధీటుగా స్పందించారు. ఏపీ సర్కారుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కానీ, ఇప్పుడు.. ఏపీకి చెందిన మంత్రి దూకుడుగా ఉండే మహిళా నాయకురాలు పొరుగు రాష్ట్రంలో అరెస్టయితే.. కనీసం చంద్రబాబు స్పందించకపోవడం.. అక్కడి ప్రభుత్వానికి భయపడైనా అయి ఉండాలి.. లేదా.. మరేదైనా కారణం అయి ఉండాలి. ఈ పరిణామం.. పార్టీలోని ఇతర నేతలపై ప్రభావం చూపిస్తోంది. పార్టీ కోసం అఖిల చాలానే చేసింది. అయినా.. ఇప్పుడు ఆమె అరెస్టయితే.. చంద్రబాబు ఆయన తనయుడు కనీసం పన్నెత్తి పలకరించే ప్రయత్నం చేయలేదు. రేపు మా పరిస్థితి ఏదైనా అయితే కూడా ఇంతేకదా! అని ఎవరికి వారు జాగ్రత్త పడుతున్నారు. ఇది అంతిమంగా పార్టీని బలహీన పరుస్తుందని అంటున్నారు పరిశీలకులు.

# యనమలను సైడ్ చేసేశారా..?



**కాకినాడ, ఫిబ్రవరి 8, (ప్రజాపాలన) :** సీనియర్ నేత యనమల రామకృష్ణుడును తెలుగుదేశం పార్టీ పూర్తిగా సైడ్ లైన్ చేసిందా? ఆయనను చంద్రబాబు ఏ విషయంలోనూ పరిగణనలోకి తీసుకోవడం లేదా? అంటే అవుననే అంటున్నారు. ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు, 2019 ఎన్నికల ఓటమి అనంతరం యనమల రామకృష్ణుడుకు పార్టీలో నెంబర్ 2గానే ఉన్నారు. సీనియర్ నేత కావడంతో ప్రతి నిర్ణయంలోనూ చంద్రబాబు యనమల రామకృష్ణుడు సలహాలు, సూచనలు తీసుకునే వారు. శాసనమండలిలో మూడు రాజధానుల అంశం వీగిపోవడం వెనక యనమల రామకృష్ణుడు రచించిన వ్యూహమే కారణమని చంద్రబాబు ఆయనపై బహిరంగంగా ప్రశంసలు కురిపించారు. యనమల రామకృష్ణుడు వంటి సీనియర్ నేతల సేవలు పార్టీకి అవసరమని చంద్రబాబు పదే పదే చెప్పారు. కానీ గత ఆరు నెలల నుంచి చంద్రబాబు యనమల రామకృష్ణుడు సలహాలను పూర్తిగా పక్కన పెట్టేశారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. ప్రధానంగా రాబిన్ శర్మను వ్యూహకర్తగా నియమించుకున్న నాటి నుంచి యనమల రామకృష్ణుడును పట్టించుకోవడం లేదట. పార్టీ పదవుల భర్తీలోనూ యనమల రామకృష్ణుడు ప్రమేయం లేదని చెబుతున్నారు. ఆయన సొంత జిల్లలో కూడా యనమల సిఫార్సులను పరిగణనలోకి తీసుకోలే దంటున్నారు. ఇక రామతీర్థం ఘటన, ఆ తర్వాత హిందుత్వ నినాదాలను అందుకోవడం, క్రిస్టియన్లపై వ్యాఖ్యలు వంటి వాటిపై యనమల రామకృష్ణుడు అసంతృప్తిగా ఉన్నారని తెలుస్తోంది. ఇప్పుడిప్పుడే జగన్ నుంచి క్రిస్టియన్లు, ముస్లింలు టీడీపీ వైపు చూస్తున్నారని, ఈ సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అవసరమా? అని యనమల రామకృష్ణుడు ప్రశ్నించినట్లు తెలిసింది. ఇలాగే ఉంటే పార్టీ అన్ని వర్గాలకు దూరమవుతుందని యనమల సీనియర్ నేతల వద్ద ఆందోళన వ్యక్తంచేసినట్లు సమాచరం. మరోవైపు లోకేష్ సయితం తొలి నుంచి యనమల రామకృష్ణుడుకు దూరంగానే ఉంటున్నారు. లోకేష్ చినరాజప్ప వంటి నేతలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. టోటల్ గా యనమల అవసరం ఇప్పుడు పార్టీకి లేనట్లే తండ్రీ కొడుకులు వ్యవహరిస్తున్నారన్న టాక్ పార్టీలో బలంగా విన్పిస్తుంది.

# ఇక్కడ అన్నీ రెండు.. రెండు

**విజయనగరం, ఫిబ్రవరి 8, (ప్రజాపాలన) :** జయనగరం నుంచి 60 కిలో మీటర్ల కొండ ప్రాంతాల్లో పర్యటించగా విజయనగరం?కోరాపూట్ జిల్లాల మధ్య ఉండే 21 ప్రాంతాలను కొటియా గ్రామాలు అంటారు. ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాలు అవతరించినప్పుడు కొటియా గ్రామాల్లో సర్వే జరగకపోవడంతో వాటిని ఏ ప్రాంతాల్లో కలపలేదు. ఆ తర్వాత సర్వే కాని గ్రామాలన్నీ తామవంటే తమవని రెండు రాష్ట్రాలు 1968 వాదించుకొని కోర్టు మెట్లు ఎక్కాయి. వాదోపావాదనలు తర్వాత 2006లో పార్లమెంట్‌లో తేల్చుకోవాలని సుప్రీం కోర్టు ఆదేశించినా ఇప్పటికి కూడా ఆ సమస్య తీరనేలేదు. అక్కడ ఉండేవారంతా గిరిజనులే. కొండకు అటువైపు ఉన్న కొటియా పంచాయతీ సమీపంలోని వారందరూ ఒడిశా వైపు ఆసక్తి కనబరుస్తారు. కొటియా, డొలియాంబ, మడకార్, పురిటిభద్ర, తదితర గ్రామాలు ఒడిశా పరిధిలోకి వెళ్తే, కొండకు ఇటువైపు ఉన్న పొలిపిగూడ, శికపరుగు,నేరేళ్ల వలస, దిగవశెంబి, ఎగువశెంబి, ధూలిభద్ర గ్రామాలు ఆంధ్ర సమీపంలో ఉన్నావి. ఆ 21 గ్రామస్థులకు రెండేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి. అక్కడ ఆస్పత్రులు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ రెండ్రెండు ఉన్నావి. రేషన్ కార్డులు, ఆధార్ కార్డు పింఛన్లు అందరికి రెండు ఉండాల్సిందే. ఎన్నికలు జరిగే ప్రతిసారి వీరు రెండు రాష్ట్రాల్లో ఓటేస్తారు.

# ఏపీలో ఏకగ్రీవాలకు ఆర్థిక శాఖ టెన్షన్

**విజయవాడ, ఫిబ్రవరి 8, (ప్రజాపాలన):** పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలపై రాజకీయ పార్టీలు ఎంతగా ఫోకస్ పెట్టాయో.. అంతకు మించిన ఉత్కంఠ ఏపీ ఆర్థిక శాఖలో కన్పిస్తోంది. ఎన్నికల్లో గెలుపోటముల గురించి ఆర్థిక శాఖకు ఎలాంటి సంబంధం లేదు. మరి ఏకగ్రీవాలను ఆర్థిక శాఖ అధికారులు ఎందుకంత నిశితంగా గమనిస్తున్నారు.. రాజకీయాలతో ఆర్థిక శాఖ లింక్ పై కాస్త లోతుల్లోకి వెళ్తే ఆసక్తికర విషయాలు బయటికొచ్చాయి. పంచాయతీ ఎన్నికలతో ఏపీలో రాజకీయ వేడి రాజుకుంది. మొదటి విడత ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహరణ తేదీ అయిపోయింది. ఇక రెండో విడత ఎన్నికల నామినేషన్లకు సమయం దగ్గరపడింది. ఇంకా మరో రెండు విడతల ఎన్నికల ప్రక్రియ జరగనుంది. గ్రామాల్లో ఎన్ని నామినేషన్లు దాఖలయ్యాయి.. ఎన్ని ఏకగ్రీవాలు అయ్యాయి.. ఈ అంశాల్ని రాజకీయా పార్టీలు, ఎస్ఈసీ, ఆయా జిల్లాల యంత్రాంగాలు.. ఎంత వరకు పర్యవేక్షిస్తున్నాయో కానీ సచివాలయంలోని ఆర్థిక శాఖ వర్గాలు మాత్రం సదురు వ్యవహారాలపై ఫుల్ ఫోకస్ పెట్టాయట. గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరగ్గకుండా ఏకగ్రీవాలైతే.. వాటికి జీవో ప్రకారం నిధులను, నజరానాలను సమకూర్చాల్సింది ఆర్థిక శాఖే. అందుకే ఏకగ్రీవాలు.. ఏకగ్రీవాల పేరుతో జరుగుతున్న పరిణామాలను తెలుసుకోవాల్సిన అవసరం తమకే ఎక్కువ ఉంటుందంటున్నాయట ఆర్థిక శాఖ వర్గాలు. ప్రస్తుతం ఏపీలో 13 వేలకు పైగా పంచాయతీలు ఉన్నాయి. వీటిల్లో మెజార్టీ పంచాయతీలను ఏకగ్రీవాలు చేసుకోవాలని అధికార పార్టీ ప్రయత్నిస్తోంది. రెండు వేల జనాభాలోపు ఉన్న గ్రామాలు ఏకగ్రీవమైతే.. 5 లక్షలు.. రెండు వేల నుంచి 5 వేల జనాభా ఉంటే 10 లక్షలు, 5 వేల నుంచి పది వేల జనాభా ఉంటే.. 15 లక్షల రూపాయలు.. ఇక 10 వేలకు పైబడి జనాభా ఉన్న గ్రామాలకు 20 లక్షల రూపాయల మేర నజరానాలు ప్రకటించింది ప్రభుత్వం. సీఎం ఆదేశాల మేరకు కనీసం 60 శాతం మేర గ్రామాలనైనా ఏకగ్రీవం చేసేందుకు కస రత్తు చేస్తున్నారు మంత్రులు ఎమ్మె ల్యేలు. ఇప్పుడు ప్రభుత్వం.. అధి కార పార్టీ అనుకున్న విధంగా జరి గితే తమ నెత్తిన పిడుగు పడినట్టే అంటున్నాయి ఆర్థిక శాఖ వర్గాలు. 13 వేల గ్రామాలకుగాను 50 శాతం ఏకగ్రీవాలైతే.. 700 నుంచి 800 కోట్ల రూపాయల నిధులను నజరానాలుగా ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణ కోసం 600 కోట్ల రూపాయల మేర ఖర్చు పెడుతున్నామని.. ఇప్పుడు ఏకగ్రీ వాల పేరుతో మరో ఎడెనిమిది వం దల కోట్లు ఎక్కడి నుంచి తేవాలని ఆర్థిక శాఖ వర్గాలు ఆందోళన చెం దుతున్నాయి. ఇప్పుడున్న పరిస్థి తుల్లో అప్పుల చెల్లింపులు.. వాటిపై వడ్డీలకే సుమారు 30 వేల నుంచి 35 వేల కోట్ల రూపాయల మేర అవసరం అవుతాయని ఆర్థిక శాఖ చెబుతోంది. ఈ క్రమంలో ఏకగ్రీవాల కోసం మరో ఎడెనిమిది వందల కోట్ల రూపాయల ఖర్చంటేనే వామ్మో..అంటున్నారు ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు. ఎన్నికల నిర్వ హణ కోసం ఖర్చు ఎలాగూ అవు తుంది.. ఇక ఏకగ్రీవాల పేరుతో మరిన్ని నిధులు ఇవ్వడం ఎలా అని ఆలోచిస్తున్నారు అధికారులు. అం దుకే గ్రామాల్లో జరిగే ఏకగ్రీవ రాజకీయాల గురించి ఆర్థిక శాఖలో చర్చ జరుగుతోంది.

# ఢీ అంటే ఢీ అంటున్నారా..?

**విజయవాడ, ఫిబ్రవరి 8, (ప్రజాపాలన) :** రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రభుత్వంతో తలపడేందుకే సిద్ధమయినట్లు కన్పిస్తుంది. ఆయన చేస్తున్న కామెంట్స్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి చేస్తున్నవే. ఏకగ్రీవ ఎన్నికల విషయంలో తనకు స్పష్టమైన అభిప్రాయం ఉందని నిమ్మగడ్డ రమేష్ కుమార్ చెబుతున్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఏకగ్రీవాలకు తావు ఉందా? అని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా జరిగిన ఏకగ్రీవాలపై తనకు అనుమానాలున్నాయని నిమ్మగడ్డ రమేష్ కుమార్ తన మనసులో మాటను బటయపెట్టారు. గతంలో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో జరిగిన ఏకగ్రీవాల్లో అవకతవకలు జరిగాయని నిమ్మగడ్డ రమేష్ కుమార్ బహిరంగంగానే తెలిపారు. అంటే ఆ ఎన్నికలకు సంబంధించి ఫ్రెష్ నోటిషికేషన్ మరోసారి విడుదల చేసే అవకాశముందని అర్థమవుతుంది. తాను ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా జరిగిన ఏకగ్రీవాలపై ఇప్పటి వరకూ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని కూడా ఆయన చెబుతున్నారు. దీంతో పాటు మార్చి 31వ తేదీతో తన పదవీ కాలం పూర్తవుతుందని నిమ్మగడ్డ రమేష్ కుమార్ పదేపదే గుర్తు చేసుకుంటున్నారు. ఈలోపే మిగిలిన ఎన్నికలను కూడా పూర్తి చేసి వెళ్లాలన్నది ఆయన ఆలోచనగా ఉంది. అయితే గతంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఏకగ్రీవం అయిన వారు న్యాయస్థానాలను ఆశ్రయించే అవకాశం ఉంది. గత ఏడాది మార్చి 8వ తేదీన కరోనా కారణంగా నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఎన్నికలను వాయిదా వేశారు. మధ్యలో ఆగిపోయిన వాటిని నిర్వహించకుండా ఇప్పుడు పంచా యతీ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇవ్వడంలోనే అనుమానాలు కలుగుతున్నాయని వైసీపీ నేతలు అంటున్నారు. మధ్యలో ఆగిపోయిన వాటికి ఎన్నికల నోటిఫికేషన్ ఇస్తే న్యాయపరమైన చిక్కులు తలెత్తే అవకాశముందని భావించి నిమ్మ గడ్డ రమేష్ కుమార్ ముందుగా పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేశారంటున్నారు. వైసీపీ కూడా తొలుత ఎన్నికలను వ్యతిరేకించినా న్యాయస్థానాల జోక్యంతో అన్ని ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లే కన్పిస్తుంది. నిమ్మగడ్డ రమేష్ కుమా ర్ మాత్రం జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి త్వరలోనే కీలక నిర్ణయం తీసుకుంటారన్న ప్రచారం అయితే జోరుగా సాగుతుంది.

# కమలం కోసమే జగన్ వ్యూహాలు




**విజయవాడ, ఫిబ్రవరి 8, (ప్రజాపాలన) :** వన్ సైడ్ ప్రేమలు సినిమా చరిత్రలో కళాఖండాలు అవుతాయేమో కానీ రాజకీయాల్లో మాత్రం భారీ డిజాస్టర్స్ గా మిగిలిపోతాయి. విషయానికి వస్తే ఏపీలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. సొంతంగా వైసీపీని ఏర్పాటు చేసి బంపర్ విక్టరీ కొట్టారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది. మామూలుగా అయితే ప్రభుత్వాల స్థాయిలో సహకారం ఉండాలి. పార్టీల పరంగా చూస్తే భిన్న ధృవాలే మరి. అయినా కూడా జగన్ రాజకీయాలను కూడా మరచి బీజేపీతో దోస్తీ చేస్తున్నారు. బేషరతుగా పార్లమెంట్ లో కేంద్రం ప్రవేశ పెట్టే అనేక బిల్లులకు మద్దతు ఇస్తున్నారు. మరి ఇన్ని చేసిన జగన్ కి ఆ వైపు నుంచి దక్కుతున్నదేంటి. జగన్ వ్యవస్థలతో ఢీ కొడుతున్నా ఆయనకు ఇంతటి తెగింపు వచ్చినా వెనక ఉన్నది బీజేపీ పెద్దలని అంతా అనుకుంటున్నారు. కేంద్రంలోకి కీలకమైన వ్యక్తులు జగన్ కి ఇచ్చే మద్దతుతోనే ఆయన చెడుగుడు ఆడుతున్నారు అన్న చర్చ అయితే ఉంది. కానీ ఎన్నికల సంఘం వర్సెస్ జగన్ అన్నది ఏ రేంజిలో సాగిన పోరాటమో అందరికీ తెలుసు. జగన్ వ్యక్తిగత ప్రతిష్టను సైతం ఫణంగా పెట్టి ఒక రాజ్యాంగ బద్ధమైన సంస్థతో ఢీ కొట్టారు. ఎందదాకానైనా అని దూకుడు చేశారు. కానీ చివరికి జరిగిందేంటి అంటే జగన్ ఓడారు. ఇది వ్యక్తిగతంగా జగన్ ఇమేజ్ ని దారుణంగా దెబ్బ తీసిందని అంటున్నారు. ఇలా జగన్ ఇబ్బందుల్లో పడడానికి కారణం కేంద్రంలోని కొందరి పెద్దల వ్యవహారమేనని ఒక మాట అయితే వినిపిస్తోంది. వారు అండగా ఉంటారనే జగన్ హై రిస్క్ చేసి మరీ ముందుకు సాగారు. ఒక విధంగా తన ప్రభుత్వాన్నే పందెం కట్టి రాజ్యాంగ వ్యవస్థలతో తేల్చుకున్నారు. తెగేదాకా లాగారు. కానీ ఫలితం లేకపోయింది. జగన్ ఊహించింది ఒకటి అయితే జరిగినది మరోటి. దానికి కారణం సరైన సమయంలో కీలకమైన వ్యక్తుల నుంచి మద్దతు కరవు కావడం అన్న మాట వినిపిస్తోంది. కేంద్రంలోని పెద్దలు రంగంలోకి దిగితే జగన్ కోరుకున్నది జరిగేది అన్న అభిప్రాయం కూడా సొంత పార్టీలో ఉంది. కానీ తమకేం సంబంధం లేనట్లుగా వారు చోద్యం చూశారు. ఫలితం ఏపీలో తన్నుకువచ్చిన ఎన్నికలను జగన్ ఒక ప్రేక్షకుడిగా చూడాల్సివచ్చిందని చెబుతున్నారు. బీజేపీ పెద్దలు ఎపుడూ తన వైపు నుంచే ఆలోచిస్తారని మూడు దశాబ్దాలకు పైగా మిత్రపక్షంగా ఉన్న శివసేన ఉదంతం తెలియచేస్తోంది. ఎంత సేపూ వన్ సైడెడ్ గానే వారి డెసిషన్స్ ఉంటాయని చెబుతారు. జగన్ మాత్రం బీజేపీని నిండా నమ్ముకున్నారు. ఇప్పటికే అనేకసార్లు ఆయన తల బొప్పి కట్టింది కూడా. అయినా కీలక సమయాల్లో ఆయన్ని ఓడించేందుకే బీజేపీ చూస్తోందని పార్టీలో నేతల ఆవేదన. జగన్ ఇకనైనా బీజేపీ మీద వన్ సైడ్ లవ్ కి ఫుల్ స్టాప్ పెట్టి రెండు వైపులా లాభం కలిగేలా వ్యవహారం చేయాలని అంటున్నారు. మరి జగన్ మాత్రం ఇంకా బీజేపీని నమ్ముతారా. ఏమో చూడాల్సిందే.

# మళ్లీ అఖిలేష్‌యాదవ్ యాత్ర

**లక్నో, ఫిబ్రవరి 8, (ప్రజాపాలన) :** ఉత్తర్ ప్రదేశ్ ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉంది. ఇప్పుడే ఆ రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం హీటెక్కింది. కేంద్ర స్థాయిలో జరిగే పరిణామాలను సయితం తమకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నాలు అన్ని పార్టీలూ ప్రారంభించాయి. అఖిలేష్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్ వాదీ పార్టీ ఇప్పుడే ఎన్నికలకు సిద్ధమయినట్లు కన్పిస్తుంది. ఆయన త్వరలోనే రాష్ట్ర పర్యటన చేస్తారని తెలుస్తోంది. ఈ మేరకు అఖిలేష్ యాదవ్ పార్టీ నేతలకు సమాచారం ఇచ్చారని చెబుతారు. ఈసారి ఉత్తర్ ప్రదేశ్ ఎన్నికలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. అన్ని పార్టీలూ ఒంటరిగా పోటీ చేసేందుకే సిద్ధమయినట్లు కనపడుతుంది. అఖిలేష్ యాదవ్ తాము ఒంటరిగానే పోటీ చేస్తామని ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు మాయావతి సయితం తమ పార్టీకి ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ ఎన్నికల్లో ఎవరితో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. అలాగే కాంగ్రెస్ కూడా చిన్నా చితకా పార్టీలతో కలసి ప్రియాంక గాంధీ నేతృత్వంలో ఎన్నికలకు వెళ్లనుంది. ఈ నేపథ్యంలో అఖిలేష్ యాదవ్ ముందుగా కుటుంబంలో తలెత్తిన విభేదాలను పరిష్కరించుకునే ప్రయత్నాలు మొదలు పెట్టారంటున్నారు. బాబాయి శివపాల్ యాదవ్ వేరుకుంపటి పెట్టుకున్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో విడిగా పోటీ చేశారు. దీంతో ఆ ఎన్నికలలో కొంత ఇబ్బంది తలెత్తింది. పార్టీ క్యాడర్ కూడా అనేక నియోజకవర్గాల్లో అయోమయంలో ఉంది. ప్రధానంగా యాదవ సామాజికవర్గం చీలిపోయిన తరుణంలో బాబాయితో సయోధ్య కోసం ప్రయత్నిస్తున్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్త పర్యటనకు ఆయన శ్రీకారం చుట్టబోతున్నారు. గత నాలుగేళ్లుగా ఉత్తర్ ప్రదేశ్‌లో దళితులు, మైనారిటీలపై జరుగుతున్న దాడులు, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన వ్యవసాయ చట్టాలను ఎండగడుతూ అఖిలేష్ యాదవ్ ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగానే నియోజకవర్గాల్లో రెండు వర్గాలుగా విడిపోయిన గ్రూపులను ఆయన ఏకం చేస్తారని చెబుతున్నారు. మొత్తం మీద అఖిలేష్ యాదవ్ అందరికంటే ముందుగానే ప్రజల్లోకి వెళ్లి రాజకీయంగా వాతావరణాన్ని తనకు అనుకూలంగా మలచుకోవాలన్న ప్రయత్నంలో ఉన్నారు. మరి సైకిల్ పరుగులు తీస్తుందో? లేదో? చూడాలి.

# సైకిల్‌కు అడగడుగునా బ్రేకులు

**విజయనగరం, ఫిబ్రవరి 8, (ప్రజాపాలన) :** ఏపీలో టీడీపీ చాలా జిల్లాల్లో నిస్తేజంగా ఉన్నా స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌తో ఎక్కడికక్కడ పార్టీ నేతల్లో కొత్త జోష్ వచ్చింది. ఇది అన్ని జిల్లాల్లోనూ ఉన్నా విజయనగరం టీడీపీలో పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారింది. ప్రస్తుతం పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా టీడీపీ పరిస్థితి ఏంటి ? అనే సందేహాలు తెరమీదికి వస్తున్నాయి. గత ఎన్నికలకు ముందు వరకు కూడా ఇక్కడ టీడీపీ బలంగా ఉంది. నాయకులు ఎవరికి వారు.. కాకుండా.. అందరూ ఐక్యంగా దూసుకుపోయారు. ప్రతి విషయంలోనూ పార్టీకి అనుకూలంగా పనిచేశారు. దీంతో 2014లో పార్టీ విజయం సాధించడంతో పదేళ్ల తర్వాత జిల్లాలో పార్టీకి కాస్త జవసత్వాలు వచ్చాయి. స్థానిక ఎన్నికల్లోనూ చాలా ఏళ్ల తర్వాత జడ్పీచైర్మన్ పీఠం సొంతం చేసుకుని పుంజుకుంది. ఇక, వైసీపీ నుంచి కూడా వచ్చిన నాయకులు పార్టీని మరింత బలోపేతం చేశారు. కట్ చేస్తే గత సాధారణ ఎన్నికల్లో జిల్లాలో అన్ని సీట్లు వైసీపీ స్వీప్ చేసి పడేసింది. మరి ఈ నేపథ్యంలో ఇప్పుడు పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధమైనందున టీడీపీ పరిస్థితి ఎలా ఉంది ? జిల్లా వ్యాప్తంగా పంచాయతీల్లో సైకిల్ స్పీడ్ చూపిస్తుందా ? అంటే గతానికన్నా చాలా భిన్నమైన పరిస్థితిని ఇప్పుడు టీడీపీ ఎదుర్కొంటోంది. కీలకమైన నాయకులు పార్టీకి దూరమయ్యారు. ఇక, గతంలో పదవులు అనుభవించిన వారు ఇప్పుడు సైలెంట్ గా ఉన్నారు. మరికొందరు లోపాయికారీగా.. అధికార పార్టీకి చేరవయ్యారు. దీంతో పార్టీ తరఫున పెద్దగా రియాక్ట్ అవుతున్న వారు కూడా కనిపించడం లేదు. ముఖ్యంగా పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి అశోక్ గజపతి రాజుకు గ్రూపుల గోల ఎక్కువగా ఉంది. ఆయనను తమను తొక్కేశారని.. మహిళా నాయకులతో పాటు ఓ సామాజిక వర్గం నేతలు గుర్రుగా ఉన్నారు. మరికొందరు పార్టీ నుంచి బయటకు వచ్చేందుకు రెడీ అయ్యారు. పైగా ప్రభుత్వం అశోక్‌కు వరుస షాకులు ఇస్తూ.. ఆయన్ను మాన్సాస్ ట్రస్టుతో పాటు పలు ఆలయాల చైర్మన్ హోదా నుంచి వరుసగా తొలగిస్తూ వస్తోంది. దీంతో ఆయన రాజకీయంగా సైలెంట్ అయిపోయారు. పదవులు రానీ మాజీ టీడీపీ ఎమ్మెల్యేలది అదే పరిస్థితి. ఫలితంగా జిల్లాలో టీడీపీ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఇక, ఇప్పుడు గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. జిల్లాలో మొత్తం 34 మండలాలుఉన్నాయి. వీటిలో 920 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గత 2013 స్థానిక సమరంలో మెజారిటీ గ్రామాల్లో టీడీపీ అనుకూలురు గెలిచారు. ఇప్పుడు కూడా ఇదే రేంజ్‌లో దూకుడు ప్రదర్శించాలని.. వైసీపీకి చెక్ పెట్టాలని అనుకున్నా.. ఈ రేంజ్‌లో అయితే.. టీడీపీ పరిస్థితి లేదని అంటున్నారు పరిశీలకులు. చంద్రబాబు వ్యూహాత్మకంగా ఇక్కడి పరిస్థితులను మారిస్తే.. తప్ప.. ప్రస్తుతం ఉన్న వాతావరణంలో విజయనగరంలో పార్టీ జెండా మోసేవారు కూడా కరువయ్యారనేది పరిశీలకుల మాట. మరి ఏం చేస్తారో చూడాలి. ఏదేమైనా.. టీడీపీకి గట్టి పట్టున్న జిల్లాలో ఈ తరహా పరిస్థితి రావడానికి కారణాలు కూడా తెలుసుకోవాలనేది విశ్లేషకుల భావన.

## సమ్మర్ రఫ్ పోటీ.. డైలమాలో రాధేశ్యామ్ నిర్మాతలు!




వరుసగా రిలీజ్ తేదీల్ని ప్రకటిస్తున్నారు టాలీవుడ్ నిర్మాతలు. పలు భారీ క్రేజీ చిత్రాలు సమ్మర్ రిలీజ్ కి రెడీ అవుతున్నాయి. ఆ క్రమంలోనే డార్లింగ్ ప్రభాస్ టీమ్ పైనా తీవ్ర ఒత్తిడి నెలకొంది. రాధేశ్యామ్ రిలీజ్ తేదీ చెప్పాలంటూ ప్రభాస్ డైహార్డ్ ఫ్యాన్స్ పదే పదే సోషల్ మీడియాల్లో అభ్యర్థిస్తున్నారు. కానీ ఈ మూవీ రిలీజ్ తేదీ విషయమై ఏదో తెలీని గందరగోళం నెలకొంది. ఈ చిత్రం ఏప్రిల్ 30 న విడుదలవుతుందని ప్రచారమైనా రకరకాల కారణాల వల్ల వాయిదా పడింది. ఇక రాధేశ్యామ్ ప్రమోషన్స్ వరంగానూ నెమ్మదించడం అభిమానులకు నచ్చడం లేదు. టీజర్ రిలీజ్ ఆలస్యం కావడంపైనా ప్రభాస్ అభిమానులు గుర్రుమీదు నవారు. ఆ క్రమంలోనే ప్రీటీజర్ లో పూర్తి టీజర్ విడుదల తేదీని ఖాయం చేశారు.


ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవ కానుకగా టీజర్ లాంచ్ ఉంటుందని ధృవీకరించారు. తాజా గుసగుసల ప్రకారం.. 2021 జూలై 30న మూవీని రిలీజ్ చేయాలని నిర్మాతలు భావిస్తున్నారని తెలుస్తోంది. జూలై 19 న యష్ – ప్రశాంత్ నీల్ KGF 2 రిలీజ్ తర్వాత రెండు వారాల్లో గానే రాధేశ్యామ్ రిలీజ్ ని ప్లాన్ చేయనున్నారట. అనంతరం ఆగస్టు 13న అంటే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బన్ని పుష్ప విడుదల కానుంది. కెజిఎఫ్ 2 – పుష్ప లాంటి పాన్ ఇండియా సినిమాల నడుమ డైహార్డ్ పాన్ ఇండియా స్టార్ సినిమా రిలీజ్ కానుండడం ఆసక్తిని కలిగిస్తోంది. జూలై 30 డేట్ సరైన ఎంపిక అని రాధేశ్యామ్ బృందం భావిస్తోందట. అయితే దీనిని అధికారికంగా చిత్రబృందం ధృవీకరించాల్సి ఉంటుంది. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు శరవేగంగా పూర్తవుతున్నాయి.

## చిరంజీవి వల్లే ఈ ప్రాణం నిలిచింది



మెగాస్టార్ చింజీవి చేసిన సాయం వల్లే తాను ఈ రోజు బతికి ఉన్నాను అంటూ సీనియర్ జర్నలిస్ట్ రామ్మోహన్ నాయుడు అన్నారు. గత కొన్నాళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న తాను మొదట కరీంనగర్‌లో చికిత్స పొందాను. ఆ తర్వాత కొన్ని రోజులు హైదరాబాద్ లో ఉంటూ వచ్చాను. ఎన్ని ఆసుపత్రులు తిరిగినా కూడా అనారోగ్య సమస్యలు కుదుట పడక పోవడంతో ఇక ఎటు వెళ్లకుండా ఉన్న సమయంలో నా ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని చిరంజీవి గారు స్వయంగా మా ఇంటికి వచ్చి మాట్లాడారు. ఆ సమయంలో నన్ను తిట్టి ఆరోగ్యంపై అశ్రద్ధ ఏంటీ అంటూ నాపై కోప్పడ్డారు. ఆయనే స్వయంగా నన్ను ఆసుపత్రికి వెళ్లాలంటే ఒక ఆసుపత్రికి కూడా సిఫార్సు చేశారు. మీడియా రంగంతో పాటు ప్రజారాజ్యం పార్టీ సమయంలో కూడా తాను చిరంజీవికి చాలా దగ్గరగా ఉంటూ వచ్చాను. ఈమధ్య కాలంలో అనారోగ్య కారణంగా తాను ఆయనకు దూరం ఉన్నా నా గురించి తెలుసుకుని ఆసుపత్రిలో జాయిన్ చేయించారు. నా ఆరోగ్యం గురించి ఆశ వదులుకున్న సమయంలో ఆయన నమ్మకంతో చికిత్స చేయించారు. ఇప్పుడు నేను పూర్తి ఆరోగ్యంగా ఉన్నాను. చిరంజీవి గారు ఆ రోజు మా ఇంటికి వచ్చి ఆసుపత్రిలో జాయిన్ అవ్వమని కోప్పడకుంటే నేను ఈరోజు బతికి ఉండే వాడిని కాదేమో అన్నాడు. చిరంజీవి గారి వల్లే ఈ ప్రాణం నిలిచిందని సీనియర్ జర్నలిస్ట్ రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆరోగ్యం పూర్తిగా కుదుట పడ్డ నేపథ్యంలో ఇటీవలే చిరంజీవిని వెళ్లి కలిసి కృతజ్ఞతలు కూడా తెలియజేశారు.

## మహేష్ వర్సెస్ పవన్! థమనూ ఈ లీకులేంటి..?



గత కొంతకాలంగా థమన్ క్లౌడ్ నైన్ లో ఉన్నాడు. మబ్బుల్లో విహరిస్తూ మెరుపులతో స్నేహం చేస్తున్నాడు. అతడి అవధుల్లేని ఆనంధానికి కారణమేమిటో ప్రత్యేకించి చెప్పాలా? 2020 ది బెస్ట్ ఇచ్చాడు. బన్నితో అల వైకుంఠపురములో తనకు కెరీర్ లో మర్చిపోలేని తీపి జ్ఞాపకం. రైవల్స్ తో పోటీపడుతూ తన సినిమా పాటల్ని చార్ట్ బస్టర్లలో నిలిపాడు. సంగీత దర్శకుడిగా మరో పది మెట్లు అధిరోహించాడు. ఆ ఆనందాన్ని అతడు ఎన్నడూ దాచుకోలేక ఇప్పటికీ తబ్బిబ్బవుతున్నాడు. ఇక ఇదే ఆనందంలో అతడు వరుసగా భారీ ఆఫర్లతో బిజీగా ఉన్నాడు. ఓవైపు సూపర్ స్టార్ మహేష్ తో సర్కార్ వారి పాట.. మరోవైపు పవన్ కల్యాణ్ తో వకీల్ సాబ్ సహా బ్యాక్ టు బ్యాక్ చిత్రాలకు పని చేస్తున్నాడు. ఈ ఆనందం అతడిని నిలువనీయడం లేదు. ఇంతకుముందు దుబాయ్ నుంచి మహేష్ సర్కార్ వారి ప్రీలుక్ ని తనే రిలీజ్ చేసేశాడు. ఇన్ స్టాలో. ఇప్పుడు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కొత్త లుక్ ని రిలీజ్ చేసి అభిమానుల్లో హాట్ టాపిక్ గా మారాడు. పవన్ కొత్త పోస్టర్ ని షేర్ చేసిన థమన్ దానికి ఆసక్తికర వ్యాఖ్యను జోడించాడు. !!


ఇన్నాళ్లలో మన లీడర్ ది బెస్ట్ వన్.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ వకీల్ సాబ్ లుక్!! అంటూ ఫైవ్ స్టార్ రేటింగును ఇచ్చాడు ఆ ఫోటోకి. ఏప్రిల్ 19న వకీల్ సాబ్ రిలీజవుతోందని థమన్ మరోసారి గుర్తు చేశాడు.

## సామ్ శాకుంతలం.. ఓ పాన్ ఇండియన్ ప్రాజెక్టు?




ప్రస్తుతం టాలీవుడ్ జపిస్తున్న కొత్త మంత్రం 'పాన్-ఇండియా '. తెలుగు ఇండస్ట్రీలో టాప్ స్టార్లుగా వెలుగొందుతున్న హీరోలు చేస్తున్న సినిమాలన్నీ మల్టీ లాంగ్వేజెస్ ఆడియన్స్ ను దృష్టిలో పెట్టుకొనే తెరకెక్కుతున్నాయి. ప్రభాస్ ఎన్టీఆర్ రామ్ చరణ్ అల్లు అర్జున్.. ఇలా ప్రధాన నటులంతా తాము చేయబోయే సినిమాలన్నీ పాన్ ఇండియన్ ప్రాజెక్టులుగానే ఉండేలా చూసుకుంటున్నారు. స్టోరీ లైన్ సెట్ చేసుకొని ప్రధాన ఇండస్ట్రీల్లోని నటులను ఎంచుకుంటే చాలు.. బహుళ భాషా చిత్రం ఆవిష్కృతం అవుతోంది. బడ్జెట్ భారీగా తేడా వచ్చేదేమీ ఉండదు. ఇతర భాషల్లో కూడా క్లిక్ అయితే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురుస్తుంది.. లేదంటే అంతగా వచ్చే నష్టం ఏమీ ఉండదు. ఈ సూత్రాన్ని ఓన్ చేసుకున్న టాలీవుడ్ మేకర్స్ అండ్ యాక్టర్స్ పాన్ ఇండియా మూవీస్ కే జై కొడుతున్నారు. ఇప్పుడు ఈ జాబితాలో టాప్ హీరోయిన్ సమంత కూడా చేరిందట. సమంత అక్కినేని ప్రస్తుతం 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' పేరుతో తెరకెక్కుతున్న హిందీ వెబ్ సిరీస్లో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ వెబ్ సిరీస్ ద్వారా నార్త్ ఆడియన్స్ కు కూడా సమంత పరిచయం అవుతుంది. సో.. తన నెక్స్ట్ సినిమాను కూడా పాన్ ఇండియా మూవీగా తెరకెక్కిస్తే ఎలా ఉంటుంది? అని ఆలోచిస్తున్నాడట దర్శకుడు. సమంత అప్ కమింగ్ మూవీ "శాకుంతలం". దర్శకుడు గుణశేఖర్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించబోతున్నారు. "మహాభారతం" ఆధారంగా ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నారు. అయితే.. ఈ మూవీని కూడా ఆలిండియా ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్తే.. బాగుంటుందని ఆలోచిస్తున్నాడట గుణశేఖర్. ఎక్కడ క్లిక్ అయినా.. పేరుకు పేరు.. డబ్బుకు డబ్బు వస్తాయని భావిస్తున్నాడట డైరెక్టర్. చూడాలి మరి ఏం జరుగుతుందో?

## రామ్ చరణ్ నెక్స్ట్ దర్శకుడు అతడే..?




మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ అభిమానులకు రెండేళ్లుగా ఆన్సర్ దొరకని ప్రశ్న ఏదైనా ఉందంటే.. అది ఆయన నెక్స్ట్ సినిమా ఏంటి? అన్న ప్రశ్నే! జక్కన్న డైరెక్షన్లో చెర్రీ చేస్తున్న 'ఆర్ ఆర్ ఆర్' సినిమా మొదలై రెండేళ్లవుతోంది. అప్పటి నుంచి ఈ సినిమాకే అంకితమయ్యాడీ మెగాహీరో. ఇదే సినిమా చేస్తున్న ఎన్టీఆర్ నెక్స్ట్ సినిమాపై క్లారిటీ వచ్చేసింది. త్రివిక్రమ్ దర్శకత్వంలో తారక్ ఓ సినిమా చేయబోతున్నాడన్న విషయం తెలిసిందే. కానీ.. చెర్రీ సినిమా ఏంటన్నది మాత్రం ఇప్పటికీ క్లారిటీ లేదు. ప్రస్తుతం.. 'ఆర్ ఆర్ ఆర్'తోపాటు 'ఆచార్య'లో ప్రత్యేక పాత్ర చేస్తున్నాడు రామ్ చరణ్. అతిథి పాత్రను ఫుల్ లెంగ్త్ సినిమాగా పరిగణించలేం. దీంతో.. నెక్స్ట్ ఏంటనే ప్రశ్న మిగిలే ఉంది. అయితే.. ఈ గ్యాప్ లో చెర్రీ చాలా కథలు విన్నాడట. కానీ.. ఏదీ ఫైనల్ కాలేదు. చాలా మంది దర్శకుల పేర్లు కూడా వినిపించాయి. కానీ.. ఎవ్వరూ రిజిస్టర్ కాలేదు. అయితే.. ఇటీవల వచ్చిన వార్తలు చెర్రీ మూవీని కన్ఫాం చేసినంత పనిచేశాయి. క్రేజీ డైరెక్టర్ అనిల్ రావిపూడితో రామ్ చరణ్ సినిమా చేయబోతున్నాడని ఎఫ్-3 కంప్లీట్ కాగానే.. అనిల్ చెర్రీ ప్రాజెక్టును లైన్లోకి తేబోతున్నాడని కూడా ప్రచారం జరిగింది. మరి అదేమైందోగానీ.. ఇప్పుడు వార్తల్లోకి మరో దర్శకుడు గౌతమ్ తిన్ననూరి వచ్చి చేరాడు. నానితో సూపర్ హిట్ 'జెర్సీ' తీసిన గౌతమ్.. ఇదే సినిమాను హిందీలో రీమేక్ చేస్తున్నాడు. లేటెస్ట్ అప్డేట్ ప్రకారం.. హిందీ రీమేక్ తర్వాత గౌతమ్ తన నెక్స్ట్ మూవీ రామ్ చరణ్ తోనే ప్లాన్ చేస్తున్నాడట. ఇప్పటికే చరణ్ ను కలిసి కథ కూడా చెప్పాడని సమాచారం. అంతేకాదు.. ఈ సినిమా పూర్తిస్థాయి యాక్షన్ చిత్రంగా ఉండబోతోందని క్రేజీ యాక్షన్ బ్యాక్ డ్రాప్ తో దర్శకుడు ఈ సినిమాని రూపొందించనున్నాడనే వార్త ఫిల్మ్ నగర్లో చక్కర్లు కొడుతోంది. 'జెర్సీ' సినిమాతో గౌతమ్ మంచి హిట్ కొట్టాడు. క్లాసిక్ మూవీ అనిపించుకుంది 'జెర్సీ'. అలాంటి దర్శకుడితో చరణ్ సినిమా అంటే భారీ అంచనాలు ఉంటాయి. అయితే.. ఇది కూడా ఇప్పటి వరకూ వచ్చిన రూమర్ గానే మిగిలిపోతుందా? సెట్స్ పైకి వెళ్తుందా? అన్నది చూడాలి.

## నెటిజన్ ఓవరాక్షన్.. దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చిన అనసూయ!



సోషల్ మీడియాలో సినీ తారలపై ట్రోలింగ్ కొత్తేమీ కాదు. అయితే.. నటీమణుల విషయంలో ఈ ట్రోలింగ్ ఎక్కువగా ఉంటుంది. కొందరు నెటిజన్లు కొన్నిసార్లు హద్దులు దాటుతూ ఉంటారు. గతంలో పలుమార్లు ఇలాంటివి ఫేస్ చేసిన యాంకర్ అనసూయ భరద్వాజ.. మరోసారి అలాంటి పరిస్థితిని ఎదుర్కొంది. అయితే.. అందరిలా లైట్ తీసుకునే రకం కాదు అనసూయ. కౌంటర్ ఇస్తే.. ఎన్ కౌంటర్ చేసేస్తుంది. లేటెస్ట్ గా హద్దులు దాటిన ఓ నెటిజన్ కు దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చిందీ బ్యూటీ. గతంలో జబర్దస్త్ వేదికపై కళ్లు తిరిగి పడిపోయింది అనసూయ. ఈ ఎపిసోడ్ కు సంబంధించిన చిత్రాలను ట్విటర్ లో పోస్ట్ చేశాడు ఆదిత్య అనే నెటిజన్. దాన్ని డ్రామాగా ట్రీట్ చేస్తూ.. అసభ్య పదజాలాన్ని ఉపయోగించాడు సదరు వ్యక్తి. అంతేకాదు.. ఈ పోస్టుకు అనసూయను ట్యాగ్ చేశాడు. దీనిపై యాంకర్ తీవ్ర స్థాయిలో విరుచుకు పడింది. బ్యాక్ అండ్ బ్యాక్ రెండు ట్వీట్లతో చెంపలు వాయించింది అనసూయ. అది 3 సంవత్సరాల క్రితం షూట్ చేసిన టీవీ షోకు సంబంధించిన చిత్రాలని చెప్పిందీ యాంకర్. వాటిని ఇప్పుడు తవ్వితీసి.. అసభ్య పదజాలంతో తనను బ్లేమ్ చేయాలని చూస్తున్నవా? అని ప్రశ్నించింది అనసూయ. అసలు అక్కడ ఏం జరిగిందో నీకు తెలుసా? అని ప్రశ్నించింది. 'మాటలు అనడం తేలిక కదా.. ఈ సంఘటన ఉదయం 5:30 గంటల ప్రాంతంలో జరిగింది. అప్పటికి మేము 22 గంటలుగా షూటింగ్ చేస్తూనే ఉన్నాము. ఇక నేను ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చిన తర్వాత బీపీ లెవల్స్ తక్కువగా ఉన్న సమయంలో ఈ సంఘటన జరిగింది.' అని క్లారిటీ ఇచ్చింది అనసూయ. దీంతో.. నెటిజన్లు అనసూయకు మద్దతుగా కామెంట్ చేస్తున్నారు. దారినపోయే వారు ఏదో వాగితే.. వాటన్నింటికీ మీరు ఆన్సర్ ఇవ్వాల్సిన అవసరం లేదు మేడం అంటూ సపోర్ట్ చేస్తున్నారు.

## బ్రదర్ ఆఫ్ రౌడీ పోటీలో ఎక్కడ ఉన్నట్టు?



టాలీవుడ్‌లో యంగ్ హీరోల నడుమ ఊహించని పోటీ ఉంది. నిఖిల్.. అడివి శేష్.. కార్తికేయ.. సత్య.. సిద్ధు లాంటి హీరోలు బ్యాక్ గ్రౌండ్‌తో పని లేకుండా ఎదిగేస్తున్నారు. వరుసగా సినిమాల్లో అవకాశాలు అందుకుంటున్నారు. వీళ్లందరి కంటే భిన్నమైన ఇమేజ్ తో విజయ్ దేవరకొండ దూసుకొచ్చారు. యువ హీరోల్లో ఎంతో వేగంగా కెరీర్ ని నిర్మించుకోగలిగిన ప్రతిభావంతుడిగా అతడి పేరు మార్మోగుతోంది.

మాస్ మహారాజా రవితేజ.. నేచురల్ స్టార్ నాని తర్వాత అంత బ్రైట్ ఫ్యూచర్ ఉన్న స్టార్‌గా దేవరకొండ ఎదిగారు. అయితే ఇప్పుడున్న పోటీలో దేవరకొండ సోదరుడు ఆనంద్ దేవరకొండ స్థానం ఏదీ? అంటే .. దానికి ఇంకా స్పష్టత లేదు. యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ కెరీర్ కోసం రౌడీ సాయం ఎలానూ ఉంటుంది. కానీ అంతటి వేగం సాధ్యమా..! ఇటీవల ఆనంద్ నటించిన మిడిల్ క్లాస్ మెలోడీస్ డిజిటల్ వేదికపై ఆకట్టుకుంది. ప్రస్తుతం కొత్త దర్శకులతో ప్రయోగాలకు సిద్ధమవుతుండడం ఆసక్తి కలిగిస్తోంది. తన బాడీ లాంగ్వేజ్ కి తగ్గట్టే అతడు కథల్ని ఎంపిక చేస్తున్నారట ఈ యువహీరో. అవినాష్ కోకాటి అనే కొత్త దర్శకుడు చెప్పిన కథ ఆనంద్ కు బాగా నచ్చిందని అతడికి ఓకే చెప్పాడని తెలుస్తోంది. ప్రస్తుత సినిమా చిత్రీకరణలో ఉండగానే ఇదీ ఫైనల్ అయ్యింది. మార్చిలో సెట్స్ కెళ్లే వీలుందట. త్వరత్వరగా గ్రాఫ్ పెంచుకుని అన్నయ్య లానే పెద్ద స్టార్ అవుతాడేమో చూడాలి.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com